ప్రజాశక్తి

మంగళవారం 01 జులై 2025 పేజీలు 12

కర్నూలు

నంద్యాల

పొగాకు రైతులు రాస్తారోకో

- గంటకు పైగా రహదారి దిగ్బంధం - పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

పొగాకు రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. దాదాపుగా గంటకు పైగా వాహనాలను నిలిపివేసి రహదారిని దిగ్బంధించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణలను జెసి నవ్య దగ్గరకు తీసుకువెళ్లారు. జెసికి రైతు సంఘం ప్రతినిధి బృందం వినతిపత్రం ఇచ్చారు.

వార్త మెయిన్‌లో

ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి చర్యలు

- రోగులకు మెరుగైన వైద్యమందాలి

- రాష్ట్ర మంత్రి భరత్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వాస్పత్రిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ కాన్ఫరెన్స్ హాలులో వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గత సమావేశంలో నిర్వహించిన అంశాల వారీగా చర్చించి వివరాలు అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రిలో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్, అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో విద్యుత్ సమస్య ఎక్కడా ఉండకూడదని చెప్పారు. ఎఎంసి, గైనిక్ ఒటి, సూపర్ స్పెషాలిటీ ఒటిల్లో యూపిఎస్ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలన్నీ సిఎంసి కిందికి తీసుకురావాలని తెలిపారు. ఈ విషయంలో తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని చెప్పారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు పెట్టాలని ఆదేశించారు. సెక్యూరిటీ విషయంలో

వార్త 3లో

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి భరత్

వైద్యుడే ప్రాణదాత...

• కరోనా కాలంలోనూ ముందుండి పోరాటం • నేడు వైద్యుల దినోత్సవం 3లో

తల్లిదండ్రులు జన్మనిస్తే పునర్జన్మను ఇచ్చేది వైద్యుడే. ప్రపంచాన్ని కరోనా మహమ్మారి వణికించినా వారు ముందుండి పోరాటం సాగించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఎనలేని సేవలందించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం.



కీళ్ల నొప్పుల పట్ల అప్రమత్తత అవసరం

- డాక్టర్ కార్తీక్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కీళ్ల నొప్పుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కార్తీక్ ఆర్థో క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ టి.కార్తీక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడారు. తమ క్లినిక్‌లో ప్రైమరీ ట్రామా కేర్, ఫ్యాక్చర్ చికిత్స, భుజం నొప్పి, మెడ, వెన్నునొప్పి, భుజం నొప్పి, గాయాలు, బోలు ఎముకల వ్యాధి, ఎముకల సంక్రమణ కణితులు, పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్ (పిల్లలకు సంబంధించిన ఎముకల వ్యాధులు), ఇతర సాధారణ ఆర్థోపెడిక్ సమస్యలు, కీళ్ల మార్పిడి, ఆర్థరైటిస్, వెన్నెముక చికిత్స తదితర వ్యాధులకు చికిత్స అందిస్తామని తెలిపారు. ఆర్థరైటిస్ అనేది కీళ్లకు వచ్చే ఒక వ్యాధి అని, ఇందులో కీళ్ల వాపి నొప్పిగా ఉంటాయని చెప్పారు. ఇది ఒక సాధారణ సమస్య అని, ఇది వయస్సుతో పాటు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇది కొంతమందిలో చిన్న వయస్సులో కూడా ప్రభావితం చేస్తాయని చెప్పారు. దీని లక్షణాలు కీళ్లనొప్పి, కీళ్ల వాపు, కీళ్ల బిగుసుకుపోవడం, కీళ్ల కదలిక తగ్గడం వేడి లేదా ఎరుపు కీళ్లనొప్పి అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.

కారణాలు : కీళ్లలో తరుగుదల, రోగనిరోధక వ్యవస్థ, సమస్యలు గాయాలు, వయస్సు వంశ పర్యాయపరంగా వచ్చే అవకాశం.

చికిత్స : నొప్పి నివారణ మందులు భౌతిక చికిత్స, వ్యాధి నిరోధక శక్తిని తగ్గించే మందులు సర్జరీ అవసరం. ఆర్థరైటిస్ అనేక రకాలుగా ఉంటుందని, ఆస్టియో ఆర్థరైటిస్ అనేది సాధారణ రకమని తెలిపారు. ఇది కీళ్లలో తరుగుదల వల్ల వస్తుందని చెప్పారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది రోగ నిరోధక వ్యవస్థ కీళ్లపై దాడి చేస్తుందని, సమస్యను తగ్గించడానికి వైద్యుని పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు శస్త్ర చికిత్సల కోసం వైద్యుని గంట వ్యవధిలో సంప్రదించడం వల్ల త్వరగా కోలుకునే అవకాశం ఉందన్నారు. క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా కూడా ఎముకల బలం పెరుగుతుందన్నారు.

విశ్రాంత ఎంఇఒకు ఘన సన్మానం

ఎంఇఒ జగన్నాథంను సన్మానిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - హొళగుంద

విశ్రాంత ఎంఇఒ-2 జగన్నాథంను సోమవారం ఎంఆర్‌సి కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఎంఇఒ-1 సుధారాణి మాట్లాడుతూ... అంకితభావంతో పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు. 40 ఏళ్ల ఉద్యోగ జీవితంలో జగన్నాథం అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని చెప్పారు.

ఇన్‌ఛార్జికి 'సొసైటీ' కృతజ్ఞతలు

రాఘవేంద్రరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

నూతన సొసైటీ అధ్యక్షులుగా, సభ్యులుగా ఎన్నికైన వారు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండలంలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆయనను కలిసి శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. వారు మాట్లాడారు. తమకు అవకాశం కల్పించడంలో ముఖ్య పాత్ర పోషించిన రాఘవేంద్ర రెడ్డి, ఉలిగయ్య, రఘునాథ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటపతి రాజు, అయ్యన్న, మారెప్ప, రాధమ్మ, తలారి ఆంజనేయ, నర సప్ప, మెంబర్ల నరసింహ, నబీ సాబ్, సోమనాథ్, లక్ష్మన్న కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకులు చిన్న సిద్ధయ్య, అడివప్ప గౌడ్, టిప్పు సుల్తాన్, రామలింగ, డాక్టర్ రాజానంద, మాలపల్లి లక్ష్మన్న, చిన్న సిద్ధయ్య, ముకన్న, గిరి, రామకృష్ణా రెడ్డి, సతీష్ నాయుడు, సురేష్ నాయుడు, రాకేష్ రెడ్డి, కర్రె బసన్న గౌడ్, లక్కే గోవిందు, నరసప్ప, గొట్టయ్య, షబ్బీర్, శంకర్ పాల్గొన్నారు.

'జీనియస్'కు అనుమతులు : ఎంఇఒ

ప్రజాశక్తి- దేవనకొండ

దేవనకొండలో ఏర్పాటు చేసిన జీనియస్ గ్లోబల్ పాఠశాల నిర్వహణకు అనుమతులు మంజూరైనట్లు ఎంఇఒ తిమ్మారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. పాఠశాల యాజమాన్యం 1 నుంచి 7వ తరగతి వరకు విద్యార్థుల ప్రవేశ అడ్మిషన్లు చేసుకోవచ్చని తెలిపారు.

మృధుస్వభావి జంబులింగయ్య

- శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు విరుపాక్షయ్య

ప్రజాశక్తి- ఆలూరు

ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయుడు జంబులింగయ్య మృధుస్వభావి, వినయ విధేయత కలవారని శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు విరుపాక్షయ్య స్వామి తెలిపారు. సోమవారం ఆలూరులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (4వ వార్డు) ప్రధానోపాధ్యాయులు ఎం.జంబు లింగయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ఎంఆర్‌సి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. విరుపాక్షయ్య స్వామి మాట్లాడుతూ... చిన్నప్పటి నుంచి పెద్దల పట్ల గౌరవంగా ఉండేవారని తెలిపారు. సమయానికి అనుగుణంగా ఆశు కవిత్వం చెప్పడంలో జంబులింగయ్య దిట్ట అన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న తన సోదరుడు ఇంతమంది ప్రేమాభిమానాలు పొందారని భావోద్వేగానికి లోనయ్యారు. ఎంఇఒ కోమల దేవి మాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో ఎక్కడా మచ్చ లేకుండా పనిచేశారని తెలిపారు. పని చేసిన ప్రతి చోటా పాఠశాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆలూరు, హాలహర్వి, మద్దికెర ఎంఇఒలు చిరంజీవి రెడ్డి, ఈరన్న, రంగస్వామి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామశేషయ్య, శివన్న, ఉపాధ్యాయ సంఘాల నాయకులు గాదిలింగప్ప, నాగరాజు, కృష్ణమూర్తి, రాజశేఖర్, ఖాసీం, సిపిఎం నాయకులు గోవిందు, రామాంజనేయులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న సిబ్బంది

మాట్లాడుతున్న విరుపాక్షయ్య స్వామి

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జింకల బారి నుంచి పంటలను కాపాడాలి : రైతుసంఘం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలో జింకల బారి నుంచి రైతుల పంటలను కాపాడాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు కోరారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు. వెంకటేశులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య మాట్లాడుతూ... ఈఏడాది వర్షాలు ముందుగా రావడం వల్ల రైతులు విత్తనాలు వేశారని, పత్తి మొలకెత్తిన ఐదు, ఆరు రోజుల్లోనే జింకలు తినేస్తున్నాయని తెలిపారు. ఆదోని డివిజన్‌లో జింకలు మందలుగా తిరుగుతూ పంట పొలాలను నాశనం చేస్తున్నాయని చెప్పారు. జింకల పార్కు ఏర్పాటు చేసి రైతులను కాపాడాలని కోరారు. లేకపోతే రైతులను సమీకరించి ఫారెస్ట్ కార్యాలయం ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రైతుసంఘం ఆదోని మండల అధ్యక్ష, కార్యదర్శులు బాష, అయ్యప్ప, కౌతాళం మండల కార్యదర్శి ఈరన్న, నాయకులు ఉల్లిగయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

నాగరాజు సేవలు మరువలేనివి

- సిడిపిఒ మద్దమ్మ

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరి ఐసిడిఎస్ ప్రాజెక్టులో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన డ్రైవర్ నాగరాజు సేవలు మరువలేనివని సిడిపిఒ మద్దమ్మ తెలిపారు. సోమవారం ఐకెపి కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, వర్కర్లు నాగరాజు దంపతులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉద్యోగ నిర్వహణలో నాగరాజు నిబద్ధతగా పని చేశారని తెలిపారు. 29 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎక్కడా మచ్చ లేకుండా పని చేశారని చెప్పారు. సూపర్‌వైజర్లు శివలింగమ్మ, పద్మ, సునీత, షాహిన, చంద్రిక, నాగరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డ్రైవర్ నాగరాజును సన్మానిస్తున్న సిడిపిఒ మద్దమ్మ

సంతృప్తితో విరమణ

- విశ్రాంత ప్రిన్సిపల్ రమేష్

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వర్తించి సంతృప్తికరంగా విరమణ పొందుతున్నట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఆయనకు శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ... 36 ఏళ్లుగా ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తులో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రత్యేక రథంపై అధ్యాపకులు, విద్యార్థులు బాణసంచా పేల్చి, మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపకులు మల్లన్న, వీరన్న గౌడ్, రామకృష్ణ, రాఘవేంద్ర, జీవానందపాల్, మద్దిలేటి, వెంకటస్వామి, సునీత పాల్గొన్నారు.

రథంపై ఊరేగిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ప్రతిభ చూపినప్పుడే విలువ

- విరమణ ఉపాధ్యాయులు హనుమేశ్వరరావు

ప్రజాశక్తి - చిప్పగిరి

చదువులో విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరినప్పుడే ఆ చదువు నేర్పిన ఉపాధ్యాయులకు సమాజంలో మంచి విలువ, ప్రాధాన్యత పెరుగుతుందని విరమణ పొందిన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు హనుమేశ్వరరావు తెలిపారు. సోమవారం ఏరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న హనుమేశ్వరరావును ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, బంధువులు పూలమాల, శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఏరూరు గ్రామ పెద్దలు సాగునీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, రాజన్న, హరి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రఫీక్, నరసింహులు, రాజగోపాల్, శ్రీనివాసులు, పద్మావతి పాల్గొన్నారు.

హనుమేశ్వర రావును సన్మానిస్తున్న సిబ్బంది

సబ్ కలెక్టర్‌ను కలిసిన డిఎల్‌ఇఒ తిమ్మక్క

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఎల్‌పిఒ తిమ్మక్క పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను సోమవారం కలిశారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఛాంబర్‌లో కలిసి, పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తిమ్మక్క సబ్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఆదోని అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేయాలని సూచించారు.

విరమణ సహజం

- ప్రధానోపాధ్యాయుల ఫయాజ్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగులకు విరమణ సహజమని ప్రధానోపాధ్యాయులు ఫయాజ్ అహ్మద్ తెలిపారు. ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లో విరమణ పొందిన నలుగురు ఉపాధ్యాయులకు సోమవారం పూలమాల, శాలువాతో సన్మానం చేసి వీడ్కోలు పలికారు. సునీల్ రాజ్ కుమార్, రమేష్ నాయుడు మాట్లాడుతూ... మున్సిపల్ హైస్కూల్‌లో విధుల్లో చేరిన నాటి నుంచి ఫిజికల్ డైరెక్టర్‌గా, ఎన్‌సిసి ఆఫీసర్‌గా నర్సయ్య సేవలు అభినందనీయమని తెలిపారు. మరో ఉపాధ్యాయుడు రంగారెడ్డి స్కూల్ అసిస్టెంట్‌గా, సోషల్ ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించి విరమణ పొందారని తెలిపారు. ఉపాధ్యాయుడు రామయ్య క్రాఫ్ట్ టీచర్‌గా విధుల్లో చేరి బయాలజీ ఉపాధ్యాయుడుగా అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు బోధన చేసి మెప్పు పొందారన్నారు. దిబ్బనకల్లు గ్రామంలో జన్మించిన మరో ఉపాధ్యాయుడు రంగన్న విధుల చేరిన నాటి నుంచి ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా కృషి చేశారన్నారు. ఉపాధ్యాయులు మల్లికార్జున, నాగరాజు, జగన్, రాజా సతీష్, వెంకటేష్ ఉన్నారు.

పూలమాల, శాలువాతో సన్మానం పొందిన గురువులు

శేష జీవితం సంతోషంగా గడపాలి

- ముగతి ఈరన్న గౌడ్
- ప్రధానోపాధ్యాయులు దేవీ కృప విరమణ

ప్రజాశక్తి - నందవరం

దేవీ కృప శేష జీవితం సంతోషంగా గడపాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ ఆకాంక్షించారు. మండలంలోని ముగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు దేవీ కృప సోమవారం విరమణ పొందారు. ఈరన్న గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. దేవీ కృప ఉపాధ్యాయులుగా విధులు సక్రమంగా నిర్వహించి నేడు విరమణ పొందారని, ఇది ఆమెకు ఎంతో బాధతో కూడుకున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరూ విరమణ పొందాల్సిందేనని చెప్పారు. తమ గ్రామంలో పని చేస్తూ విద్యార్థులకు సరైన బోధన అందించినందుకు తమ గ్రామం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ అధ్యక్షులు గుగ్గిరి, నరసింహులు, కొండారెడ్డి, వెంకటేష్ గౌడ్, కడుబూరి, విద్యార్థి సంఘం నాయకులు అర్జున్ యాదవ్, కౌతాళం శివ పాల్గొన్నారు.

నందవరంలో దేవీకృపను సన్మానిస్తున్న నాయకులు

ఎక్సైజ్ ఎస్ఐకి సన్మానం

ప్రజాశక్తి - కోసిగి

స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో పని చేస్తూ విరమణ పొందిన ఎక్సైజ్ ఎస్ఐ నాగేంద్రుడు సిబ్బంది, నాయకులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎఇఎస్ రామకృష్ణారెడ్డి, కోసిగి సిఐ భార్గవ్ రెడ్డి, ఎమ్మిగనూరు సిఐ రమేష్ రెడ్డి, ఎస్ఐ రాయుడు అధ్యక్షతన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పోలీసు శాఖలో 33 ఏళ్లుగా సేవలందించి విశిష్ట గుర్తింపు పొందారని తెలిపారు. అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహించారని కొనియాడారు. ప్రతి ఉద్యోగికి విరమణ సహజమని, విరమణ అనంతరం ఆయురారోగ్యాల తో, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని సన్మాన గ్రహీత నాగేంద్ర తెలిపారు. గ్రామంలోని నాయకులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, సిబ్బంది శాలువా, పూలమాలతో సన్మానించి మెమొంటోను అందజేశారు.

ఎస్ఐని సన్మానిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి చర్యలు

మొదటి పేజీ తరువాయి...

రాజీపడొద్దన్నారు. పిజి హాస్టల్ వద్ద స్ట్రీట్ లైటింగ్, పెద్ద పెద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. ఐ హాస్పిటల్‌లో ఫండ్స్ ఉన్నపటికీ పరికరాలు కొనుగోలు చేసేందుకు అనుమతులు కావాలని ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ మంత్రి దృష్టికి తీసుకు రాగా.. కలెక్టర్‌తో అనుమతులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇక ఓల్డ్ సిటీ వాసులకు ఎంతో ఉపయోగపడే గడియారం ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చిన్నపిల్లల వైద్యుడితో పాటు గైనకాలజిస్టును గడియారం ఆస్పత్రికి కేటాయించాలని, ఇప్పటికిప్పుడు డిప్యుటేషన్ పై అయినా అక్కడకు పంపాలని తెలిపారు. అక్కడ వైద్యులు అందుబాటులో ఉంటే ఆ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. గైనకాలజిస్ట్, చిన్నపిల్లల వైద్యుల నియామకానికి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. రోగులకు మందులు బయట కొనాలని పలువురు సిబ్బంది పంపుతున్నారని వస్తున్న ఫిర్యాదులపై మంత్రి సీరియస్ అయ్యారు. ఇలా ఎవరైనా చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. హాస్పిటల్‌లో రోగులు, సహాయకులకు మురుగుదొడ్ల ఇబ్బందులు ఉండకూడదని తెలిపారు. హాస్పిటల్‌లో ఉన్న జంగిల్ మొత్తం క్లీన్ చేయాలని ఆదేశించారు. టైం లైన్ పెట్టుకొని పని పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ఆస్పత్రిలో గ్రీనరీ పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. సిటి స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. సిటి టెక్నీషియన్ కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఆయన చెప్పారు. హాస్పిటల్‌లో పార్కింగ్ స్థలాలను మెరుగుపరచాలని తెలిపారు. ఆస్పత్రిలో భవనాలను లీకేజీ ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. లీకేజీ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, జిజిహెచ్ ఎఓ సింధు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

భార్య హత్యకేసులో భర్త అరెస్టు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని సూగూరు గ్రామంలో అనుమానంతో భార్య బోయ లక్ష్మీదేవిని చంపిన భర్త బోయ హనుమంతును అరెస్టు చేసినట్లు సిఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ తెలిపారు. సోమవారం సిఐ కార్యాలయంలో నిందితుని మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిందితుడు హనుమంతు తరచూ భార్యతో గొడవపడుతూ దాడి చేసి, వేధిస్తుండేవాడని తెలిపారు. ఈ విషయంపై నిందితుని కుమారులు నర్సిరెడ్డి, నరేంద్ర, కుమార్తె మహాదేవి అదే గ్రామంలో ఉంటున్న మృతురాలు బోయ లక్ష్మీదేవి చెల్లెలు బోయ లక్ష్మి, ఆమె భర్త బోయ లక్ష్మయ్య, తమ్ముడు శ్రీనివాసులు ఎన్ని సార్లు మందలించినా మారలేదని చెప్పారు. చివరికి జూన్ 26న నిద్రపోతున్న భార్య తలపై కర్రతో చనిపోయినట్లు తెలిపారు. మృతురాలి తమ్ముడు శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. నిందితుని మాధవరం రోడ్డులో ఉన్న సూగూరు క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసి ఎమ్మిగనూరు న్యాయస్థానంలో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు పేర్కొన్నారు. హెడ్ కానిస్టేబుళ్లు రమణ, భాస్కర్, కానిస్టేబుల్ జమీర్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

వైద్యుడే ప్రాణదాత...

• కరోనా కాలంలోనూ ముందుండి పోరాటం • నేడు వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న కరోనా వైరస్‌పై వైద్యులే ముందుండి పోరాటం చేశారు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి లక్షలాది మంది ప్రాణాలను కాపాడారు. అనారోగ్యం పాలవుతామని తెలిసినా తమ ప్రాణాలను అడ్డుగా పెట్టి ప్రజలకు వైద్యం అందించారు. పీపీఈ కిట్లతో ఒళ్లంతా ఉక్కిపోతున్నా.. మాస్కులతో ముఖం కమిలిపోతున్నా.. శానిటైజర్లతో చేతులు ఒరిసిపోతున్నా.. తమ వృత్తి పట్ల అంకితభావంతో కరోనా రోగులకు వైద్యం అందించి చిరునవ్వుతో ఇంటికి పంపారు. కని పెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత జీవితంలో కీలక పాత్ర పోషించేది వైద్యుడే. కరోనా వైరస్ ప్రపంచాన్నే తన గుప్పిట బంధించి మానవాళి మనుగడకే పెను సవాల్ విసిరింది. ఈ మహమ్మారి నుంచి రక్షించేందుకు ఆరోగ్య యంత్రాంగం పగలు, రాత్రీ తేడా లేకుండా కష్టపడింది. ఈ పోరాటంలో పలువురు వైద్యులు సమిధలయ్యారు. రోగికి ప్రమాదకరంగా ఉంటే ఏ సమయమైనా ఆస్పత్రికి చేరుకొని చికిత్స అందించాలనే తపనతో ఉంటారు.

డాక్టర్ బీసీ.రాయ్ అందించిన వైద్య సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయన పుట్టినరోజైన జులై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది. 1882 జులై 1న పాట్నా జిల్లాలోని బంకింపూర్‌లో ప్రకాశ్ చంద్ర, అఘోర్ కామినిదేవి దంపతులకు జన్మించిన బీసీ.రాయ్ కలకత్తా మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించారు. ఆ తర్వాత ఉన్నత విద్య కోసం ఇంగ్లండ్‌లోని సెయింట్ బెర్త్ లోమెా కళాశాలలో చేరారు. 1911వ సంవత్సరంలో భారతదేశానికి తిరిగి వచ్చి కలకత్తా వైద్య కళాశాలలో అధ్యాపకునిగా చేరారు. పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా పని చేసిన బీదాన్ చంద్ర రాయ్ అనేక వైద్య సంస్థల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. జాధవ్‌పూర్ టీబీ ఆస్పత్రి, చిత్తరంజన్ సేవా సదన్, కమలా నెహ్రూ మెమోరియల్ ఆస్పత్రి, విక్టోరియా ఇనిస్టిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ ఆస్పత్రి, చిత్తరంజన్ సేవా సదన్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ తదితర ప్రతిష్టాత్మక సంస్థలన్నీ ఆయన హయాంలో పురుడు పోసుకున్నవే. మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్‌లో శిక్షణ ఇప్పించడానికి ఆయన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. కలకత్తా నగరానికి మేయర్ (1931–33) గానూ బిధాన్ చంద్ర రాయ్ పనిచేశారు. స్థానిక పరిపాలనలో కీలక సంస్కరణలు తీసుకొచ్చారు. కలకత్తా యూనివర్సిటీకి వైస్ ఛాన్సిలర్ (1942–44)గా, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఛైర్మన్ (1939)గా, ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గానూ ఆయన విశేష సేవలు అందించారు. 1882 జులై 1న జన్మించిన బిధాన్ చంద్ర రాయ్ 1962లో అదే రోజున (జులై 1) మరణించడం గమనార్హం. 1962 ఫిబ్రవరి 4న ఆయనను భారతరత్న వరించింది. బీసీ.రాయ్ వైద్య రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షునిగా వ్యవహరించారు.

ఎలక్ట్రిసిటీ బిల్ రీడర్ల పెండింగ్ వేతనాలివ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎలక్ట్రిసిటీ బిల్ రీడర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.గోవిందు, బి.రాముడు, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భీమేష్, ప్రవీణ్ డిమాండ్ చేశారు. సోమవారం ఇఇకి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న బిల్ రీడర్లకు పెండింగ్ పెట్టడం కాంట్రాక్టర్ నిర్లక్ష్యమని తెలిపారు. రెవెన్యూ వసూలు చేయడంలో కీలకపాత్ర వహిస్తున్న బిల్ రీడర్లకు వేతనాలు పెండింగ్ పెట్టడం సరికాదని చెప్పారు. ప్రతి నెలా 1న వీరికి వేతనాలు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తే బిల్ రీడర్లను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జావిద్, పరమేష్, బాష పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ ఇఇకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చారిత్రక కర్నూలు వైద్య కళాశాల

- ఎందరో వైద్యులకు విద్య నేర్పిన ఘనత

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కర్నూలు మెడికల్ కాలేజీకి ఘనమైన చరిత్ర ఉంది. ఇక్కడ చదివిన వైద్య విద్యార్థులు పేరు ప్రఖ్యాతలుగాంచిన వైద్యులుగాను, ఎందరో వైద్య ప్రముఖుల్ని, ఇక్కడ వైద్య ఓనమాలు నేర్చిన వారు ఐఎఎస్, ఐపిఎస్‌లే కాక మరియు రాజకీయ నాయకులుగా మంత్రులుగా ఎంపీగా, ఎమ్మెల్సీలుగా ఉన్నత పదవులను కూడా సంపాదించి ప్రజలకు సేవలు అందించారు.

ప్రస్తుతం ఎంబిబిఎస్ (అండర్ గ్రాడ్యుయేషన్)ను 1250 మంది, పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) 600 మంది డిప్లమా ఆఫ్ మెడిసిన్ మరికొందరు చదువుతున్నారు. 1956లో కాలేజీ ప్రారంభం కాగా 1957లో ఎంబిబిఎస్ మొదటి బ్యాచ్ ప్రారంభమైంది. 1982లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీలో ప్రారంభించారు. 2017లో సూపర్ స్పెషాలిటీ కోర్సులను కలిగి ఉండి రాష్ట్రంలోనే గొప్ప మెడికల్ కాలేజీగా ప్రశంసలు అందుకుంటోంది.70 మంది ప్రొఫెసర్ గాను, మరో 70 మంది అసోసియేట్ ప్రొఫెసర్ గాను, 167 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ గాను వైద్య విద్యను బోధిస్తూనే ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడం కోసం కృషి చేస్తున్నారు. కర్నూలు వైద్య కళాశాల జులై 21, 1956న అప్పటి భారత ఆర్థిక మంత్రి టిటి.కృష్ణమాచారి ప్రారంభించారు. జులై 1956లో 50 మంది విద్యార్థులతో చేర్చుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి రాజధానిని కర్నూలు నుండి హైదరాబాద్‌కు మార్చడంతో, పూర్వపు సచివాలయ భవనాన్ని కళాశాలకు అప్పగించారు. 50 మంది విద్యార్థులు ఎంబిబిఎస్. కోర్సులో చేరారు. డాక్టర్ సి.వెంకట రామయ్యను కర్నూలు వైద్య కళాశాలకు మొదటి ప్రిన్సిపాల్ నియమించారు. శాసనసభ్యుల హాస్టల్‌ను 1958లో వైద్య విద్యార్థుల పురుషుల హాస్టల్‌ను ఏర్పాటు చేయడానికి ఇచ్చారు. ఎంతోమంది విద్యార్థులకు వసతి కల్పిస్తుంది. రాష్ట్ర అతిథిగృహాన్ని ప్రభుత్వం మహిళల హాస్టల్‌గా ఉపయోగిస్తున్నారు.

కళాశాల వైద్య విద్యార్థులే ప్రముఖులుగా

కర్నూలు మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులుగా విద్య అభ్యసించిన ఎంతోమంది వైద్యులు నేడు గొప్ప వైద్య ప్రముఖులుగా గుర్తింపు పొందడంతో పాటు అనేక రంగాలలో పేరు ప్రఖ్యాతలు గాంచారు. దేశ విదేశాల్లో గ్యాస్ట్రోఎంటరాలజీలో పేరు ప్రఖ్యాతలు పొంది కేంద్ర ప్రభుత్వంతో పద్మ విభూషణ్ పద్మశ్రీ అవార్డులను పొందిన డాక్టర్ దువ్వూరి నాగేశ్వర రెడ్డి ఈ కాలేజీకి చెందిన విద్యార్థి కావడం విశేషం,డాక్టర్ నౌరి దత్తాత్రేయ, డాక్టర్ జగన్నాథం వంటి ఎందరో ప్రముఖులు అత్యున్నత అవార్డులు పొందారు. వైద్య విద్యను అభ్యసించిన ఇక్కడి విద్యార్థులే డాక్టర్ భరత్ గుప్తా, డాక్టర్ స్నేహప్రియ వంటి వారు ఐఏఎస్‌లుగా, త్రివిక్రమ వర్మ లాంటి వారు ఐపీఎస్‌లుగా ఎన్నికయ్యారు. ఇక్కడే చదివి ఇక్కడే ప్రాక్టీస్ చేసి ఇక్కడే సూపరింటెండెంట్‌గా ప్రిన్సిపల్‌గా సేవలందించిన డాక్టర్ చంద్రశేఖర్ ఇప్పుడు ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్‌గా పనిచేస్తున్నారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్ శర్మ ఉద్యోగ విరమణ తర్వాత సామాజిక సేవలో ఉన్నారు.

వైద్య సేవతోపాటు ప్రజాసేవలోనూ

మెడికల్ కాలేజీ విద్యార్థులైన డాక్టర్ శైలజనాథ్, డాక్టర్ మైసూరా రెడ్డి, డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి రాజకీయాల్లో రాణించి మంత్రి పదవులను పొందారు. డాక్టర్ సంజీవ్ కుమార్ కర్నూలు ఎంపీగా పని చేశారు.

విద్యార్థి నేతలే రాజకీయ నేతలుగా

ఒకప్పుడు వైద్య విద్యార్థుల్లో బలంగా పనిచేసిన ఎస్ఎఫ్ఐ నాయకులైన డాక్టర్ శైలజనాథ్ మంత్రి పదవి పనిచేయగా, ఎఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా పని చేసిన డాక్టర్ మీడియం బాబురావు రెండు సార్లు అరకు ఎంపీగా ఎన్నికై నిజాయితీగా ప్రజాసేవను అందించారు. ఇక్కడే చదివిన మరో ఎస్ఎఫ్ఐ నేత డాక్టర్ గేయానంద్ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా పని చేశారు.

CHANGE OF NAME

I, BAIBARE AFFAN S/o.ILIAS BAI BARE (Old Name), R/o.H.No:1/2961, SMT Colony, 4th Line, Yemmiganur (M), Kurnool dist, AP., have Changed my name as BAIBARE MOHAMMED AFFAN S/o.BAIBARE ILIYAS (New Name)

CHANGE OF NAME

I, MEHBOOB BASHA (Old Name) S/o.Shaiksha Vali R/o. H.No: 19/377/1, Fareed saheb Street Adoni, Kurnool dist, AP., I changed my name as LOHAR MEHBOOB BASHA S/o Shaiksha vali Hence forth I will be known as **LOHAR MEHBOOB BASHA**

CHANGE OF NAME

RAMI REDDY RAGHAVAREDDY S/o. SANKARREDDY Service No.14395829, Y.Rank, Ex. NAIK. H.No. 4-30,B.C.Colony, REVANURU (Village), KOVELAKUNTLA (Mandal). NANDYAL DIST A.PMy Wife Name changed OLD NAME **NIRMALAMMA** W/O RAMI REDDY. RAGHAVAREDDY, NEW NAMERAMI REDDY. NIRMALAMMA W/O RAMI REDDY. RAGHAVAREDDY

ఎంపిడిఒ సేవలు చిరస్మరణీయం : ఎంపిపి

ఎంపిడిఒ దంపతులను సన్మానిస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు ఎంపిడిఒగా విధులు నిర్వహించిన దస్తగిరి సేవలు చిరస్మరణీయమని ఎంపిపి డి. దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పదవీ విరమణ సన్మాన సభను ఎంపిడిఒ సమావేశ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపిడిఒగా పని చేసిన దస్తగిరి మంచి సేవలు అందించినట్లు గుర్తు చేశారు. ఉద్యోగులతో సమన్వయం చేసుకొని మంచి పాలన అందించాలన్నారు. ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని, ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

విఆర్ఒకు ఘన సన్మానం..

బండి ఆత్మకూరు విఆర్ఒగా విధులు నిర్వహిస్తున్న యేసుపాదం, ఎర్రగుంట్ల విఆర్ఒగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు పదవీ విరమణను తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగీ ప్రజల కోసం పని చేసి పదవీ విరమణ చేయాల్సి ఉంటుందన్నారు. విధులు నిర్వహించే కాలంలో ప్రజలకు మనం అందించిన సేవలపై మనకు గుర్తింపు ఉంటుందన్నారు. విఆర్ఒలుగా పదవీ విరమణ చేస్తున్న యేసుపాదం, వెంకటేశ్వర్ల దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, బి. మల్లేశ్వర్ రెడ్డి, అల్లె ఈశ్వర్ రెడ్డి, అల్లె చెన్నారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ చింతామణి లాల్ స్వామి, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు.

చెంచుగూడెంకు ఆర్టీసీ బస్సు

- సంబరాల్లో గిరిజనులు

ఆర్‌టిసి బస్సు వద్ద పూజ చేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని పెద్ద గుమ్మడాపురం చెంచు గూడెంకు సోమవారం ఆర్టీసీ బస్సు రావడంతో గిరిజనులు సంబరాలు చేసుకున్నారు. టిడిపి నాయకులు శివారెడ్డి, మాజీ సర్పంచి శంకరయ్య, విటిడిఎ ప్రెసిడెంట్ పులిచెర్ల శంకరయ్యలు మాట్లాడారు. మా గూడెంకు ఆర్టీసీ బస్సు లేక ఇబ్బందులు పడేవారమన్నారు. ప్రతిరోజు ఆత్మకూర్ ఆర్టీసీ డిపో నుంచి పెద్ద గుమ్మడాపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిపేవారన్నారు. సమీపంలోనే ఉన్న చెంచు గూడెంకు బస్సు లేని కారణంగా చెంచులు ఇబ్బందులు పడే వారన్నారు. ఈ విషయాన్ని ఆత్మకూర్ ఆర్టిసి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన డిపో మేనేజర్ చెంచుగూడెంకు బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. చెంచు గిరిజనులు సంబరాలు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు అంకన్న, చిన్న బయన్న, రాముడు, మూగేమ్మ, వెంకటేశ్వర్లు, అయిలేని సాలయ్య, చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఉద్యోగ ప్రస్థానంలో ఉద్యోగులు చేసిన మంచి సేవలు వారికి గుర్తింపునిస్తాయని డాక్టర్ భావన పేర్కొన్నారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఒగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన సిహెచ్ఒ సులోచనమ్మ దంపతులను సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సులోచనమ్మ విశిష్టమైన సేవలతో వైద్యారోగ్య శాఖలో మంచి గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఎఎన్ఎంల యూనియన్ లీడర్‌గా అనేక సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆమె ఏపీ జెఎసి వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్య శాఖలో ఏఎన్ఎంల పదోన్నతిపై తీవ్రంగా పోరాటం చేసి వారికి ప్రమోషన్లు వచ్చేలా జిఒ తీసుకురావడంలో కీలకపాత్ర వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవల్లిక, ఆర్. శివకుమార్, జి. సామెల్, విజయ్ కుమారి, శాంతకుమారి స్టాఫ్ నర్స్, జి. ప్రభావతమ్మ, హెల్త్ అసిస్టెంట్లు విశ్వనాథ్, భాస్కర్లు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలానికి జలకళ

- 873 అడుగులకు చేరిన జలాశయ నీటి మట్టం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

ఎగువ పరివాహక ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల నుండి శ్రీశైలం జలాశయానికి వరదనీటి ప్రవాహము కొనసాగుతుండడముతో జలాశయ నీటిమట్టం 8 73.70 అడుగులకు చేరింది. సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి విద్యుత్ ఉత్పాదన ద్వారా 26,072, 12గేట్ల ద్వారా 1,08,840 క్యూసెక్కులతో మొత్తం 1,34,912క్యూసెక్కుల నీటి ప్రవాహం జలాశయానికి చేరుతుంది. అదే సమయానికి నీటి నిలువ సామర్థ్యం క్రమంగా పెరుగుతూ 157.5068టిఎంసీలుగా నమోదయింది. తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో గడిచిన 24 గంటలలో 6904 క్యూసెక్కుల నీటితో 3.5 32 మిలియన్ యూనిట్ విద్యుత్ ఉత్పత్తిని, కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 621 క్యూసెక్కుల నీటితో 0.376 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేశారు. ఇదే నీటి ప్రవాహం కొనసాగితే మరో వారం, పది రోజుల్లో గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలం క్షేత్ర పరిధిలో పర్యావరణ పరిరక్షణకు క్షేత్రాన్ని మరింతగా సుందరీ కరణించేందుకు మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఇఒ ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. క్షేత్ర పరిధిలో సోమవారం ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. వర్షాకాలం ముగిసేలోపు కనీసం 3వేల మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ముఖ్యంగా దేవతా వృక్షాలు, నీడనించే మొక్కలు, పూల చెట్లు సుందరీ కరణ మొక్కలను నాటినట్లు తెలిపారు. మొక్కల్లో 30శాతం వరకు దేవతా వృక్షాలైన బిల్వం, కదంబం, రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, వేప, మేడి మొదలైనవి నాటినట్లు తెలిపారు. అలాగే పార్కింగ్, ఆరుబయలు ప్రదేశాలలో నీడనిచ్చే మొక్కలకు ప్రత్యేకత ఇవ్వాలన్నారు. విభూది మఠం ప్రాంతాల్లో ఉసిరి, జమ్మి, పాగడ, కదంబం, తెల్లమద్ది మొక్కలను ఇఒ నాటారు. అలాగే క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్లు పోయాలని ఉద్యాన అధికారులకు ఇఒ ఆదేశించారు. పంచమఠాల వద్ద మరింత ఆధ్యాత్మిక వాతావరణం కలిగించేందుకు దేవత మొక్కల పెంపకం ఎంతో దోహదం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆలయ సహాయకార నిర్వాహణ అధికారి ఎం. హరిదాసు, అర్చకులు, ఉద్యానవన అధికారులు జి. ఈశ్వర్ రెడ్డి, లోకేష్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 9న సమ్మె చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, పెద్ద నాగరాజులు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు సోమవారం సమ్మె నోటీసును అందజేసి మాట్లాడారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులు జయన్న, చిన్న నాగరాజు, నబిఖాన్, అశోక్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి - ఆత్మకూరు : ప్రతి ఉద్యోగి పదవీ విరమణ సర్వసాధారణమని పదవీ విరమణ పొందిన ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సుబ్రహ్మణంకు పదవీ విరమణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తహశీల్దార్ రత్న రాధిక, జెడ్పిటిసి సభ్యుడు శివశంకర్ రెడ్డి, ఎంపిపి నల్లకాల్వ తిరుపాలమ్మ, ఎఒ హేమలతతో పాటు రాజకీయ నాయకులు, ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు హాజరై మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా పదవీ విరమణ చేయాల్సి ఉంటుందన్నారు. చేసిన సేవలను ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం దంపతులను ఘనంగా సన్మానించారు.

సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులే కీలకం

ప్రజాశక్తి - మిడతూరు : సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులే కీలకమని టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి అన్నారు. మండల విద్యాధికారి శ్రీనాథ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎల్లస్వామిల పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాతా రమేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి 62ఏళ్ల తర్వాత పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మానవతా విలువలు నేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ దశరథ రామయ్య, ఎఒ పీర్ నాయక్, ఆరోగ్య కేంద్రం డాక్టర్ తిరుపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి - డోన్ : మండలంలోని మల్లంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇబ్రహీం పదవీ విరమణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌టియు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఇ సన్మూర్తి, జి.వి రమణ, ఇగ్బాల్, మౌలాలి, ఎస్‌టియు డోన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కర్, సుబ్బారెడ్డి, విశ్వనాథ్, ఆర్థిక కార్యదర్శి మునీంద్ర ఎస్టీయూ సీనియర్ నాయకులు శివప్రసాద్, రఫీ, శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు.

డాక్టర్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - డోన్ : పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ అనురాధను వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించింది. ఆస్పత్రి ఆవరణంలో సోమవారం పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించి పదవీ విరమణ పొందడం పట్ల అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మనోహర్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - పాములపాడు : మండల కేంద్రమైన పాములపాడులో ఉన్న పోస్ట్ ఆఫీస్‌లో జిడిఎస్ ప్యాకర్‌గా 44ఏళ్లు సేవలందించి ఎనలేని సేవ చేశారని సర్పంచి మేకల భాగ్యమ్మ, మేకల భాస్కర్‌లు అభినందించారు. స్థానిక పోస్ట్ ఆఫీస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సందర్భంగా వారు మాట్లాడారు. జిడిఎస్ ప్యాకర్ 44ఏళ్లుగా సుదీర్ఘంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన కాలూరి మనోహర్‌కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ మనోజ్ కుమార్, కాజా మహబూబ్, మర్రెడ్డి, మేకల రాజశేఖర్, ఆనంద్, పబ్బతి ప్రకాష్, బి. మోహన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి.. పదవీ విరమణ తప్పనిసరి : సిఐటియు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని శ్రీశైల మండలం సిఐటియు అధ్యక్షులు దర్శనం నాగరాజు అన్నారు. ముందుగా అటవీ శాఖలో బీట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న రవీంద్రనాథ్ ఠాగూర్ పదవీ విరమణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. దర్శనం నాగరాజు మాట్లాడుతూ ఈయన పని చేస్తున్న కాలంలో తోటి ఉద్యోగులపై ప్రేమానురాగాలు చూపేవారని, ఉద్యోగి కాలమంత ఎంతో ఉల్లాసంగా గడిపారన్నారు. అలాగే అదే శాఖలో ఎఫ్ఆర్ఒగా పని చేస్తున్న సుభాష్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్య ప్రజలకు అందుబాటులో.. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

డాక్టర్. డి. సంజీవ, ప్రముఖ జనరల్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని శ్యామల మల్టీస్పెషాల్టీ హాస్పిటల్‌లో సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు ప్రముఖ జనరల్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ డి. సంజీవ పేర్కొన్నారు. 'డాక్టర్స్ డే'ను పురస్కరించుకొని ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. శ్యామల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఎన్టీఆర్ వైద్య సేవ, ఇహెచ్ఎస్ అన్ని రకాల క్యాష్ లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. వీటితోపాటు స్పెషాలిటీ సేవలు, సాధారణ కాన్పులు ఫెయిన్ లెస్ లేబర్, సిజేరియన్ ఆపరేషన్‌లు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, ల్యాప్రోస్కోపి, ట్యూబెక్టమీ, వైసెక్టమీ, థైరాయిడ్ సమస్యలు, సంతాన సఫల్యానికి చికిత్స, నెలసరి, గర్భసంచి చికిత్స, గర్భసంచి తీసివేయడం, అండాశయంలో గడ్డలు, నీటి బుడగలు, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌లు ఒవేరియన్ సిస్ట్, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, డయాగ్నోస్టిక్ లాప్రోస్కోపిక్, అపెండిక్స్ ఆపరేషన్, లాప్రోస్కోపిక్ హెర్నియా, గడ్డలకు ఆపరేషన్ చేయడం, పిత్తాశయంలో రాళ్లు, ఫైల్స్, ఫిస్టులా, ప్రేగుజారుట, హైడ్రోసిల్, కడుపులో గడ్డలు, థైరాయిడ్ వంటి స్పెషాలిటీ సేవలు చేయడం జరుగుతుందన్నారు. తమ ఆస్పత్రిలో జనరల్ సర్జరీ, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్ కీళ్ల వ్యాధి నిపుణులచే సేవలు అందించడం. చెవి, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధి నిపుణులతోపాటు, కిడ్నీ సంబంధిత వ్యాధి నిపుణులు, ప్లాస్టిక్ సర్జరీ సంబంధిత నిపుణులచే వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. శరీరంపై కణుతులు, గడ్డలకు ఆపరేషన్‌లు చేయడంతోపాటు 24 గంటలు ఆపరేషన్లు చేయబడునని డాక్టర్ సంజీవ వెల్లడించారు.

పిల్లల్లో వినికిడి సమస్యలు.. పరిష్కారాలు..

- ఈఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీకాంత్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'పిల్లల్లో వినికిడి లోపం పెద్ద సమస్య. దీనికి చిన్న, పెద్ద తేడా లేదు. మన దేశంలో ఏటా సుమారు లక్ష మంది పిల్లలు తీవ్ర వినికిడి లోపంతో పుడుతున్నారని అంచనా. ఇది పిల్లల శారీరిక, మానసిక వికాసం మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. సమస్యలు వీలైనంత త్వరగా గుర్తించి సరైన చికిత్స చేయిస్తే మాములు జీవితం గడిపేలా చేయొచ్చు' అని ఈఎన్‌టి స్పెషలిస్టు డాక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. మీ పిల్లలు వినగలుగుతున్నారా..? సర్వేంద్రియానం నయనం ప్రధానం.. దీంతో పాటు శ్రవణం కూడా ప్రధానమే.. పిల్లలో వచ్చే వినికిడి సమస్యలు, వాటికి కారణాలు, లక్షణాలు, గుర్తించడం ఎలా..? చికిత్స విధానాలను ప్రముఖ చెవి, ముక్కు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ ప్రజాశక్తి ముఖాముఖి పంచుకున్నారు. ఆయన మాటల్లోనే....

వినికిడి లోపాన్ని ముందే పసిగట్టి జాగ్రత్త పడటం అత్యవసరం. చిన్నపటి నుండి వినడం ద్వారానే మాటలు మాట్లాడటం నేర్చుకుంటాం. బాషా నైపుణ్యాలు సాధిస్తాం. నలుగురిలో కలిసిమెలిసి గడపటం, జీవితంలో పైకి ఎదగటం వంటివన్నీ దీంతో ముడి పడినదే. వినికిడి ఏమాత్రం లోపించిన పిల్లల ఎదుగుదల కుంటుబడుతుంది.

వినికిడి లోపం ప్రభావం..

వినికిడి లోపం పిల్లలలో వినికిడి లోపం వారి ప్రసంగం, బాషా నైపుణ్యాలను ప్రభావితం చేస్తుంది. మేనరికం కొన్ని జన్యు పరమైన మార్పుల వల్ల కొంతమంది పిల్లలు పుట్టుకతోనే వినికిడి లోపంతో పుడతారు. తల్లిదండ్రులకు వినికిడి లోపం ఉంటే పిల్లలలో కూడా వచ్చే అవకాశం ఎక్కువ. శిశువు తల్లి గర్భంలో ఉన్నప్పుడు కొన్ని ఇన్ఫెక్షన్‌లు (రూబెల్లా, సైటొమెగల్ వైరస్) వంటివి వినికిడి లోపానికి కారణమవుతాయి. కాన్పు సమయంలో ఎదురు కాళ్లతో పుట్టడం వల్ల కొందరిలో శ్వాస సరిగా తీసుకోలేక మెదుడుకు తగినంత ఆక్సిజన్ అందక పోవడం వల్ల వినికిడి సమస్య వస్తుంది. పుట్టిన వెంటనే మెనింజైటిస్, మజిల్స్, గవద బిళ్ళ వంటి ఇన్ఫెక్షన్ లు కూడా హాని చేయవచ్చు. మధ్య చెవి ఇన్ఫెక్షన్‌లు తరుచుగా వినికిడి లోపానికి దారి తీస్తాయి. ఆడినాయిడ్ గడ్డ ఎక్కువగా పెరగటం, మధ్య చెవిలో నీరు చేరడం ద్వారా కూడా వినికిడి సమస్యలు వస్తాయి. తలకు, చెవికి దెబ్బ తగలడం వినికిడి లోపాలకు దారి తీస్తాయి. ఎక్కువ సేపు పెద్ద శబ్దాలకు గురి కావడం వినికిడి లోపానికి దారి తీయవచ్చు.

పిల్లలలో వినికిడి లోపం లక్షణాలు, పరీక్షలు, చికిత్స

శబ్దాలకు ప్రతి స్పందించకపోవడం, స్పష్టంగా మాట్లాడక పోవడం, అధిక శబ్దంతో టీవీ చూడటం, వినడం, ఒక నిర్ధిష్ట దశ నుండి వచ్చే శబ్దాలను వినడంతో ఇబ్బంది, బాషా అభివృద్ధిలో ఆలస్యం. అరు నెలల నుండే తక్కువ వయసు పిల్లలకు ఓజో అకిస్టిక్ పరీక్ష, బ్రెయిన్ స్టేమ్ రెస్పాన్స్ పరీక్షా చేస్తారు. అరు నెలల నుండి ఐదు సంవత్సరాల వయసు వరకు ప్రవర్తన ఆడియో, మొదటి 5 సంవత్సరాలు పై బడిన పిల్లలకు ప్యూర్

టోన్ ఆడియో మొదటి పరీక్ష చేస్తారు. వినికిడి లోపానికి చికిత్స దాని కారణం, తీవ్రత మీదే ఆధారపడి ఉంటుంది. మధ్య చెవిలో ద్రవం ఉంటే దానికి యాంటీ హిస్టమైన, దికంజీస్టెంట్‌ల ద్వారా తగ్గించవచ్చు. మందుల ద్వారా మధ్య చెవి ద్రవం లేకపోతే వెంటిలేటింగ్ గొట్టం ద్వారా ద్రవాన్నీ తీయవచ్చు. వినికిడి పరికరాలు లేదా శ్రవణ సాధనాలు, ఇవి ధ్వనిని పెంచి వినికిడి లోపం ఉన్న వారికి సహాయ పడుతాయి.

క్లోకీయార్ ఇంప్లాంట్..

ఇది ఒక శస్త్ర చికిత్స. దీని ద్వారా అంత:ర్ చెవిలో ఒక పరికరానికి అమరుస్తారు. అది శబ్ద తరంగాలను మెదడును చేరవేయడంలో సహాయ పడుతుంది. ఆడియో, వెర్బల్ థెరఫీ, శబ్ద, బాషా చికిత్స. ఇది శబ్దాలను గుర్తించడం, వాటిని అర్థం చేసుకోవడానికి మాట్లాడటం, భాషను నేర్చుకోవడానికి సహాయ పడుతుంది.







వాతావరణ మార్పుతో పిల్లలకు వచ్చే జబ్బులు

- వాటి నివారణకు డాక్టర్ ఆర్. దాసరి సలహాలు, సూచనలు

'వాతావరణ మార్పులతో పిల్లలకు వచ్చే అలర్జీ, వైరల్ జ్వరాలు జలుబు, దగ్గు, గొంతు నొప్పి, శ్వాసకోశ సంబంధిత రోగాలు (ఉదాహరణకు ఆస్థమా), డెంగీ, మలేరియా, చర్మ సమస్యలు , నీటి ద్వారా వ్యాపించే రోగాలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు కనిపిస్తాయి. తగిని జాగ్రత్తలు తీసుకోవాలని, అవి ఎక్కువైతే వైద్యులను సంప్రదించాలి' డాక్టర్ ఆర్ దాసరి తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ..

వర్షాకాలం, చలికాలం, వేసవికాలం వంటి మారిన వాతావరణ పరిస్థితుల్లో శరీరం సర్దుకుపోయే సమయాన్ని తీసుకుంటుంది. ముఖ్యంగా పిల్లల శరీరం ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందని దశలో ఉండటంతో వీరు సులభంగా అనారోగ్యం పాలవుతారు. అందువల్ల తల్లిదండ్రులు ఇంట్లో కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. గది శుభ్రంగా , గాలివాటకు అనువుగా ఉంచాలి. వేడి నీళ్లతో స్నానం చేయించాలి. బయట నుంచి ఇంటికొచ్చిన వెంటనే చేతులు కడగడం అలవాటు చేయాలి. పోషకాహారాన్ని అధికంగా ఇవ్వాలి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, గుడ్లు, పాల ఉత్పత్తులు. సీజన్‌కి తగినట్టుగా పిల్లలకు వేసేవస్తువులను (స్వెటర్, రైన్‌కోట్) ఇవ్వాలి. తేమ గల ప్రదేశాలను నివారించాలి. నీటిని మరిగించి ఇవ్వాలి. బహిరంగ ఆహారాన్ని నివారించాలి. అలర్జీలు లేదా శ్వాస సమస్యలతో బాధపడే పిల్లలకు ముందుగా వైద్యుల సలహా తీసుకోవాలి. రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు తులసి టీ, అల్లం-తేనె వంటి సహజ హోమ్ రెమడీస్ ఉపయోగించవచ్చు. ఇవన్నీ పాటించడం ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించటమే కాదు, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు : సిడిపిఒ

- ఆత్మకూరు సిడిపిఒ కోటేశ్వరమ్మ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మహానంది, ఆత్మకూర్, వెలుగోడు, శ్రీశైలం మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ కోటేశ్వరమ్మ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహానంది మండలం పుట్టుపల్లి కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఈ పోస్టు భర్తీకి ఓసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆత్మకూరు మండలంలోని కరివేన గ్రామంలో 5వ అంగన్వాడీ సెంటర్ బీ.సీ.(సీ)కు చెందినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెలుగోడు మండలం రేగడ గూడూరు 3వ అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టులకు ఓసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మహానంది మండలం బుక్కాపురం ఒకటవ అంగన్వాడీ కేంద్రానికి ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సీతారాంపురం 2వ అంగన్వాడీ కేంద్రం పోస్టుకు ఓసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శ్రీశైలం మండలం శ్రీశైలం 2వ అంగన్వాడీ కేంద్రం పోస్టుకు బీ.సీ.(సీ) అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. వయస్సు 21-35ఏళ్లలోపు ఉండాలని, స్థానిక నివాసులై ఉండాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తులు జులై 1-10 వరకు స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు.

మహానంది : మహానంది మండలంలోని గ్రామాల్లో అంగన్వాడీ నియమకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని పుట్టుపల్లెలో అంగన్వాడీ వర్కర్ ఓసి మహిళ-01, సీతారామపురం, బుక్కాపురం గ్రామాల్లో అంగన్వాడీ హెల్పర్ ఓసి, ఎస్సీ మహిళలకు-2 పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జులై 1-10లోపు దరఖాస్తులను సిడిపిఒ ఆత్మకూరు కార్యాలయంలో సమర్పించాలన్నారు.

మల్లన్నను దర్శించుకున్న మాజీ సిజె

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు : ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైలం పుణ్య క్షేత్రంలోని స్వామిఅమ్మవార్లను సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్. వెంకటరమణ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో వారికి ఇఒ శ్రీనివాసరావు, వేద పండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచనం మండపంలో ఆశీర్వచనాలు పలికారు. స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు, జ్ఞాపికను అందజేశారు.

ఆధునిక జీవన శైలి మార్పుతో..

గుండె జబ్బులు, క్యాన్సర్

-మనిషిలో 20 -30 ఏళ్లకే గుండె, క్యాన్సర్ జబ్బులు

-ప్రభుత్వ పాలసీ ద్వారానే వీటికి అడ్డుకట్టు

-గుండెజబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ క్రాంతి చైతన్య

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

ప్రజల్లో గుండె జబ్బులు క్యాన్సర్ ఒబిసిటీ, పక్షపాతం అంటే జబ్బులు పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాటి నియంత్రణకు ప్రభుత్వం ఒక పాలసీ తీసుకువస్తే తప్ప ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ క్రాంతి చైతన్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఆహార పదార్థాల్లో వస్తున్న మార్పు వలన మనం తీసుకుంటున్న ఫుడ్ వలన గుండె జబ్బులకు క్యాన్సర్ వంటి రోగాలకు మనకు మనమే కారణం అవుతున్నామని ఆయన ప్రజాశక్తితో వివరించారు. డాక్టర్స్ డేను పురస్కరించుకొని ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ క్రాంతి చైతన్యతో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలను వివరించారు. ఇన్ఫెక్షన్ రోగాల నుండి గుండె, క్యాన్సర్ వంటి జబ్బుల బారిన ప్రజలు పెడుతున్నారని డాక్టర్ క్రాంతి చైతన్య అన్నారు. ఈ జబ్బుల పై మరిన్ని ఆసక్తికర విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం....

దేశంలో గుండె జబ్బులు, క్యాన్సర్ జబ్బులు పక్షవాత వంటి జబ్బులు పెరిగి పోతున్నాయి..కారణం మనం తినే ఆహారపు అలవాట్లలో మార్పులు రావడం, జంక్‌ఫుడ్‌కు అలవాటు పడటం, బయట ఇష్టానుసారంగా తినటం వలన ఎక్కువగా ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారు.20నుంచి 30 ఏళ్లకే యువత గుండె జబ్బులకు గురౌతున్నారు. 30నుంచి 40 ఏళ్ల కిందట ఈ జబ్బులు ఇతర దేశాలు యూరోప్, యుఎస్ఎ లండన్ వంటి దేశాల్లో ఎక్కువగా ఉండేవి. మనదేశంలో ఇన్ఫెక్షన్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, జ్వరాలు వంటివే ఉండేవి.. ఈ 40దశబ్ద కాలంలో మన దేశంలో మానవుడి జీవన శైలిలో రోగాలు ఒక భాగంగా మారాయి. ఎక్కువ భాగం ప్రతి మనిషిలో ఏదో ఒక జబ్బు ఉంటుంది. ఈ నలభై ఏళ్లలో డయాబెటిస్, పక్షవాతం, క్యాన్సర్, గుండె జబ్బులు వంటివి వస్తున్నాయి. మన దేశ జనాభా ఎక్కువగా ఉండటం వలన విదేశాల నుండి తెచ్చుకుంటున్నాం. విదేశాల్లో 45 సంవత్సరాలకు గుండె జబ్బులు వస్తుంటే, మన దేశంలో మాత్రం 20 నుండి 30 సంవత్సరాలలోపు వాళ్లకే గుండె జబ్బులు వస్తున్నాయి. ప్రధానంగా కోవిడ్ వచ్చిన తర్వాత ఈ గుండె జబ్బులతో బాధపడే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. జబ్బులు వచ్చే వయస్సు గ్రూపు చాలా తగ్గిపోయింది. గుండె జబ్బులు రావలసిన వయస్సుకు పరిమితం కాకుండా తక్కువ వయసు వారికే గుండె జబ్బులు వస్తున్నాయి. ఇటీవల కాలంలో క్యాన్సర్ డబ్బులు పెరిగిపోతున్నాయి. ప్రతి జిల్లాకు ఒక క్యాన్సర్ హాస్పిటల్ రాబోతుందంటే క్యాన్సర్ తీవ్రత ఏ రకంగా ఉండబోతుందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ రోగాలన్నీ రావడానికి ప్రధాన కారణం మన ఆహార అలవాట్లు జీవనశైలిలో బిజీ కావడం, ఒత్తిడికి లోనవ్వడం, వ్యాయామం, మానసిక ప్రశాంతత లేకపోవడం ఈ జబ్బులు సంభవిస్తున్నాయి. ఎక్కువగా మన పెద్దలు మిల్లెట్ చిరుధాన్యాల ఆహారం తీసుకునేవారు. అందుకే గత 4 ఏళ్ల కిందట చూసుకుంటే ప్రతి ఒక్కరు శారీరకంగా, మానసికంగా ఎలాంటి రోగాల బారిన లేకుండా కేవలం ఇన్ఫెక్షన్ జబ్బులను బారిన మాత్రమే పడేవారు. అన్నం తినడం ఒక స్టేటస్‌గా మార్చుకున్న మనం చిరుధాన్యాల ఆహారాలను విస్మరిస్తున్నాం. ఎక్కువగా ధూమపానం, మద్యపానం, వంటి వాటిని సేవించడం వలన కూడా గుండె జబ్బులు బారిన పడుతున్నారు. కాబట్టి మానవుడు తన ఆరోగ్యం పట్ల స్వీయ నియంత్రణ పాటించడంతోపాటు దూర అలవాట్లకు దూరంగా ఉండాలి, రోజు వ్యాయామం తప్పనిసరిగా చేస్తూ ఉండాలి. ప్రస్తుతం ఆహారపు ఆహారపు అలవాట్లలో మార్పు చేసుకోవాలి. క్యాన్సర్ గుండె జబ్బులు పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం ఒక పాలసీగా తీసుకొచ్చి వీటి నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డాక్టర్ డి. క్రాంతి చైతన్య,
ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్
ఇండస్ గుండె ఆసుపత్రి, నంద్యాల జిల్లా.

చెంతనే నీళ్లు.. ఎండుతున్న పొలాలు : సిపిఎం

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని ముసలమడుగు గ్రామ శివారులో ఉన్న శివపురం, సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల్లో నీళ్లు పుష్కలంగా ఉన్నా.. పంటలు ఎండుతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి ఎన్. స్వాములు, నాయకులు ఎస్. సంజీవరాయుడులు తెలిపారు. మండలంలోని సింగరాజు పల్లెలో వారు సోమవారం మాట్లాడుతూ ఈ ఏడాది ముందస్తుగా కురిసిన వర్షాలకు మండలంలో పలు గ్రామాల్లో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారని తెలిపారు. జూన్‌లో సరైన వర్షాల్లేక మొక్కజొన్న ఎండిపోతుందన్నారు. కృష్ణానది ఎగువ నుంచి ముందుగానే నీళ్లు వచ్చి శ్రీశైలం ప్రాజెక్టు 865 పైగా నీళ్లు చేరాయని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతన్నల పంట పొలాలకు చెంతనే పుష్కలంగా నీళ్లు ఉన్నా.. పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎత్తిపోతల పథకాల నుంచి రైతులకు సాగునీరు వదలాలని డిమాండ్ చేశారు. ఎత్తిపోతల పథకాల నుంచి నీళ్లు వదిలితే విత్తనాలు వేయని రైతులు నీళ్లు పెట్టుకొని విత్తనాలు వేసుకుంటారని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు వెంటనే ముసలమడుగు వద్ద ఉన్న పంప్ హౌస్ నుండి శివపురం, సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతులతో కలిసి ఎత్తిపోతల పథకాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు స్వాములు, సంజీవ రాయుడు

సమస్యల పరిష్కారం కోసం.. ఆందోళనకు సిద్ధం కావలి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఆందోళనకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని మండల నాయకులు టి. గోపాలకృష్ణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై ప్రజలను సమీకరించి సచివాలయాల ముందు ఆందోళనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కులాలకు చెందిన పేదల నివాసం ఉన్న ప్రాంతాల్లో పాలక ప్రభుత్వాలు సరైనటువంటి మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. ప్రజలు అంటు రోగాలకు గురవుతున్నారన్నారు. కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు లాంటివి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పేదలు నివసించే ప్రాంతాల్లో ప్రభుత్వం, అధికారులు వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3-5 తరగతుల వరకు పిల్లలను హైస్కూల్లో అనుసంధానం చేయడంతో చిన్నపిల్లలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నగదు బదిలీ పథకం కింద మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలకు ప్రజలను సిద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు పి. పకీర్ సాహెబ్, టి. మద్దిలేటి, రంగమ్మ, హుస్సేనమ్మ, ఓబ్లేసు, రామకృష్ణ, రాము, మధు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు

కిడ్నీలను పదిలంగా చూసుకోవాలి

- డాక్టర్ కె.భార్గవ వర్ధన రెడ్డి, ఎంసిహెచ్.యూరాలజీ (నిమ్స్) సీనియర్ యూరాలజిస్ట్, నంద్యాల కిడ్నీ సెంటర్.

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'కిడ్నీలు ఉండేది పిడికెడే అయినా చేసే పనులు చాలా గొప్పవి. జీవక్రియల్లో భాగంగా పుట్టుకొచ్చే వ్యర్థాలను రక్తంలోంచి వడగట్టి వాటిని మూత్రం రూపంలో బయటకు వెళ్లగొడతాయి. శరీరంలో ద్రవాల మోతాదులను నియంత్రిస్తాయి. సోడియం, పొటాషియం, క్యాల్షియం వంటి ఖనిజాలను సమతుల్యంగా ఉంచుతాయి. రెనిన్ వంటి హార్మోన్ల ఉత్పత్తితో రక్తపోటును అదుపు చేస్తాయి. హిమోగ్లోబిన్ సంశ్లేషణకు తోడ్పడే ఎరిత్రో పాయిటిన్ హార్మోన్‌ను విడుదల చేస్తాయి. విటమిన్-డిని చురుకైన రూపంలోకి మార్చటం వీటి ఘనత. ఇలా శరీరం పరిశుభ్రంగా ఉండేలా.. సక్రమంగా పని చేసేలా చూస్తాయి. మనకోసం నిరంతరం ఇంతగా శ్రమించే కిడ్నీలను పదిలంగా కాపాడుకోవాలి' అని ఎంసిహెచ్. యూరాలజీ (నిమ్స్) సీనియర్ యూరాలజిస్ట్, నంద్యాల కిడ్నీ సెంటర్ డాక్టర్ కె.భార్గవ వర్ధన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు.

'మన దేశంలో సుమారు 10 శాతం మంది ఏదో ఒక స్థాయి కిడ్నీ జబ్బుతో బాధ పడుతున్నారు. కిడ్నీలు చేసే ముఖ్యమైన పని రక్తాన్ని వడపోయడం. ఇందులో నెఫ్రాన్ల పాత్ర కీలకం. ఒక్కో కిడ్నీలో సుమారు పది లక్షల వరకూ నెఫ్రాన్లు ఉంటాయి. వీటిల్లోని సూక్ష్మ రక్తనాళాల గుచ్ఛాలు (గ్లోమరులస్) ప్రాథమిక ఫిల్టర్‌గా పని చేస్తే.. గొట్టంలాంటి భాగాలు (ట్యూబ్యూల్) శరీరానికి అత్యవసరమైన పదార్థాలను తిరిగి సంగ్రహిస్తాయి. ఒకవైపు అదనపు వ్యర్థాలను ఒంట్లోంచి బయటకు పంపడంతో పాటు అవసరమైన వాటిని అట్టి పెడతాయన్న మాట. కాబట్టే కిడ్నీలు దెబ్బతింటే శరీరమంతా ప్రభావితమవుతుంది. ఒంట్లో వ్యర్థాలు పోగుపడి చెత్తకుప్పలా తయారవుతుంది. చిత్రమేంటంటే నెఫ్రాన్లు దెబ్బతింటున్నా తొలిదశలో పైకేమీ తెలియకపోవడం. ఇవి నెమ్మదిగా దెబ్బతింటూ వస్తాయి. దీంతో కిడ్నీల సామర్థ్యం క్రమంగా మందగిస్తుంది. చివరికి పూర్తిగా చేతులెత్తేసే పరిస్థితి (కిడ్నీ వైఫల్యం) వస్తుంది. అప్పుడు డయాలిసిస్, కిడ్నీ మార్పిడి తప్ప మరో మార్గం లేదు.

గుర్తించేదెలా..? : కిడ్నీ జబ్బు తొలిదశలో పెద్దగా లక్షణాలేవీ కనిపించవు. ముదురుతూ వస్తున్న కొద్దీ కొన్ని సంకేతాలు కనిపిస్తుంటాయి. వీటిని ముందుగా గుర్తిస్తే జబ్బు తీవ్రం కాకుండా చూసుకోవచ్చు. నిస్సత్తువ, పాదాల వాపు, మూత్ర విసర్జనలో మార్పులు కనిపించొచ్చు. తరచూ.. ముఖ్యంగా రాత్రిపూట మూత్రం రావడం, మూత్రం ఉత్పత్తి తగ్గడం, మూత్రంలో రక్తం పడటం, నురగ కనిపించటం వంటివన్నీ కిడ్నీ సామర్థ్యం సన్నగిల్లు తోందటాని కి సంకేతాలే. తొలిదశలోనే కిడ్నీ జబ్బును గుర్తిస్తే చికిత్స తేలికవుతుందని తెలుసుకోవాలి.

ఎందుకు దెబ్బతింటాయి..? : కిడ్నీలు దెబ్బతినటానికి రకరకాల కారణాలున్నాయి. కిడ్నీ వైఫల్యానికిది ప్రధాన కారణం మధుమేహం. రక్తంలో గ్లూకోజు నియంత్రణలో లేకపోతే కిడ్నీల్లోని రక్తనాళాలు దెబ్బతింటాయి. మరొకటి అధిక రక్తపోటు. అలాగే సూక్ష్మ రక్తనాళాల వాపు కిడ్నీ వైఫల్యానికి దారితీస్తుంది. జన్యుపరంగా కొందరికి కిడ్నీల్లో నీటితిత్తులు ఉంటాయి. క్రమంగా కిడ్నీ పనితీరు దెబ్బతింటూ వస్తుంది. కొందరికి తరచూ మూత్ర ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. వీటికి చికిత్స తీసుకోకపోతే కిడ్నీలూ దెబ్బతినే ప్రమాదముంది. డాక్టర్ సలహా లేకుండా అనవసరంగా, అధిక మోతాదులో తరచూ మందులు వేసుకోవటం ప్రమాదకరం.

దీర్ఘకాల కిడ్నీజబ్బులో నిర్ధారణ పరీక్షలు చాలా కీలకం. రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలి. మధుమేహం కలవారు గ్లూకోజును కచ్చితంగా నియంత్రించు కోవాలి. జంక్ ఫుడ్, నిల్వ ఆహార పదార్థాలు తినడం మానెయ్యాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. బరువు అదుపులో ఉంచుకోవాలి. తగినంత నీరు తాగాలి. మాంసాహారం, వేపుళ్ల తగ్గించుకోవాలి. కిడ్నీ జబ్బు చికిత్స అందరికీ ఒకేలా ఉండదు. జబ్బు దశ, దారితీసిన అంశాలు, వ్యక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయించాల్సి ఉంటుంది.

డయాలిసిస్: కిడ్నీలు విఫలమైనప్పుడు డయాలిసిస్ అవసరమవుతుంది. ఇది రక్తంలోని వ్యర్థాలు, ఎక్కువ మొత్తంలో ఉండే ద్రవాలను తొలగిస్తుంది. పూర్తిగా విఫలమైనప్పుడు కిడ్నీ మార్పిడి చేయాలి. ఇది డయాలిసిస్ నుంచి విముక్తి కలిగిస్తుంది. మరింత చురుకుగా జీవించటానికి తోడ్పడుతుంది. అయితే కిడ్నీని శరీరం తిరస్కరించ కుండా జీవితాంతం రోగ నిరోధకశక్తిని అణచి పెట్టే మందులు వాడుకోవాల్సి ఉంటుంది.

వైద్యుల సేవలు ప్రశంసనీయం : కలెక్టర్

- ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ రాజకుమారి

వైద్యులు రోగి ప్రాణాలు కాపాడడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తారని, వైద్యో నారాయణో హరిగా భారత సంస్కృతిలో చెప్పారని, వైద్యులు సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బిసి.రాయ్ జయంతి సందర్భంగా ఐఎంఏ ఆధ్వర్యంలో స్థానిక జయంతా ఫంక్షన్ హాల్ సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజకుమారి, గౌరవ అతిథులుగా ఐఎంఏ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలరాజు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ఎపి ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ అధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. డాక్టర్ బిసి.రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఏ వైద్యుల దినోత్సవ పురస్కారాలను ప్రముఖ కవి, రచయిత ప్రొద్దుటూరుకు చెందిన డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి, నంద్యాల వైద్యులు మురళి ధర్ రావు, శరత్ చంద్ర రెడ్డి, శేషఫణి, జ్యోతి వాణి, ఆశాలత, సరిత, సామాజిక సేవలకు జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపివి.రమణయ్య, చిత్తలూరి రామ చంద్రయ్యలకు కలెక్టర్ రాజకుమారి అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన జీవితం వెనుక ఓ వైద్యుని శ్రమ

- జిపి సుధా మోహన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, సెవెన్ హిల్స్ హాస్పిటల్, నంద్యాల.

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రతి వ్యక్తి ఆరోగ్యవంతమైన జీవితం వెనుక ఓ వైద్యుని శ్రమ దాగి ఉంటుందని సెవెన్ హీల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జి.పి సుధా మోహన్ రెడ్డి అన్నారు. డాక్టర్సడే సందర్భంగా ఆయన ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. వైద్య వృత్తి వృత్తి కాదని, అది ఒక బాధ్యత అని చెప్పారు. 'ఒక చిన్న పాప భయంతో ఏడుస్తుంటే ఒక తల్లి ఆశ వదలకుండా ఆస్పత్రి బయట ఎదురు చూస్తుంటే, ఒక తండ్రి తన ప్రాణాల కోసం పోరాడుతున్నప్పుడు, వారు ఎదురు చూసేది ఎవరి కోసం ఓ వైద్యుడి కోసం. ఆ సమయంలో డాక్టర్ చెప్పే ఒక్క మాట, ఒక్క నిశ్చయపూరిత నిర్ణయం జీవితాన్నే మార్చేస్తుంది. అవును, వైద్యులు దేవుడికే సమానం కాదు.. కానీ వారు దేవుడు పంపిన ప్రతినిధుల వంటి వారు. వారి చేతుల్లో మందులు ఉంటాయి. కానీ ఆ మందుల కంటే ఎక్కువగా ఉంది నమ్మకం. ప్రతి నిమిషం, ప్రతి రోగికి వారు కేటాయించే సమయం, వారు ఎటువంటి అభిప్రాయాలకూ లొంగకుండా చూపే తత్త్వవేత్తల వంటి చైతన్యం ఈ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది. వారికి కుటుంబం ఉంది. కాని వారు ఎన్నిసార్లు తమ కుటుంబాన్ని వదిలి మన జీవితాల్లోకి ప్రవేశిస్తారు. వారి జీవితంలోనూ బాధలు ఉంటాయి. కానీ మన బాధలు తొలగించేందుకు వారు ముందుంటారు. ఇది అసాధారణమైన త్యాగం. ప్రస్తుతం మన దేశంలో మెడికల్ రంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. మారుతున్న ఆరోగ్య అవసరాలు, నూతన రోగాలు, వృత్తిపరమైన ఒత్తిడులు, సాంకేతికతలో పెరుగుతున్న మార్పులు ఇవన్నీ కలిసి వైద్యుని పయనాన్ని మరింత కఠినంగా చేస్తూ ఉన్నా యి. అయినా వారు వెన కడుగు వేయ కుండా ముందుకు సాగు తున్నారు. ఈ నేపథ్యంలో మన సమాజం వారి పట్ల గౌరవాన్ని, ఆదరాభిమానాన్ని మరింత పెంచాలి. వైద్య సేవలను వాణిజ్యంగా కాకుండా సేవాపరంగా గుర్తించే మార్గంలో మనమంతా కలిసికట్టుగా ముందడుగు వేయాలి. జులై 1న డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ జయంతి సందర్భాన్ని పురస్కరించు కొని జరుపుకునే జాతీయ డాక్టర్ల దినోత్సవం మనకు గుర్తు చేస్తోంది' అని అన్నారు.

'వక్ఫ్' బిల్లు రద్దు చేసేంతవరకూ పోరాటం

- కర్నూల్ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన ముస్లిం సోదరులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేసేంతవరకు తమ పోరాటం ఆగదని ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష, ఆవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్ , తాలూకా కార్యదర్శి ఇస్మాయిల్ బేగ్‌లు పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ సోమవారం కర్నూల్‌లోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో ఆలిండియా పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి జేఏసీ నాయకులు, ఆవాజ్ కమిటీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ముస్లిం సోదరులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టం వల్ల ముస్లిం సమాజానికి ఎంతో నష్టం వాటిల్లుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ తాలూకా నాయకులు ఖాద్రి, మసీవుల్లా, సద్దాం, అక్రమ్ హుస్సేన్, అఖిలభారత రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆమడాల రమణ, హ్యూమన్ రైట్స్ ఆళ్లగడ్డ తాలూకా సభ్యులు చాంద్ భాష, బైక్ మెకానిక్ నూర్ భాషా, మహమ్మద్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు వెళ్తున్న ముస్లిం సోదరులు

వక్ఫ్ ముస్లిముల హక్కు

- చట్ట సవరణను రద్దు చేయాలి
- ప్రాణ త్యాగానికైనా సిద్ధం - పోరాటం మరింత ఉధృతం
- వక్ఫ్ బచావో.. దస్తూరి బచావో బహిరంగ సభలో వక్తలు
- ముస్లిముల ఆస్తులు కొట్టేసేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్ర : అసదుద్దీన్ ఒవైసి

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ గఫూర్

మాట్లాడుతున్న ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

వక్ఫ్ ముస్లిముల హక్కు అని, వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్, సేవ్ వక్ఫ్ జెఎసి అధ్వర్యంలో కర్నూలు ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో వక్ఫ్ బచావో.. దస్తూరి బచావో భారీ నిరసన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ముస్లిముల ఆస్తులు కొట్టేసేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్ర పన్నుతున్నాయన్నారు. ముస్లిములను మోసం చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో ఎన్‌డిఎ పక్షాల ముఖ్యమంత్రులను ఓడించాలని, తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. రాష్ట్రాల మద్దతోనే కేంద్రంలోని బిజెపి చట్టాలు చేస్తుందన్నారు. చంద్రబాబు హెరిటేజ్ కంపెనీ స్థలంలో ఇతరులు ప్రవేశించి కబ్జా చేస్తే వారికే వదిలేస్తారా అని ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన వక్ఫ్ చట్టాన్ని ఎలా మారుస్తారన్నారు. అందరూ ఐక్యం కావాలని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు.

వక్ఫ్ పరిరక్షణకు ప్రాణత్యాగానికైనా సిద్ధం కావాలి - సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ గఫూర్

వక్ఫ్ చట్టం, ఆస్తుల పరిరక్షణకు ప్రాణత్యాగానికైనా సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ గఫూర్ పేర్కొన్నారు. వక్ఫ్ చట్ట సవరణను అమలు చేయడమే బిజెపి ముఖ్య ఉద్దేశమని, అందు కోసం సుప్రీం కోర్టును కూడా భయపెట్టాలని చూస్తున్నారన్నారు. దేశాన్ని హిందూ దేశాన్ని చేయడం, మిగతా వారిని రెండో పౌరులుగా చేయడం బిజెపి కుట్ర అన్నారు. వక్ఫ్ చట్ట సవరణ ముస్లిముల హక్కులను లాక్కోవడమే నన్నారు. ఆ చట్ట సవరణకు వ్యతిరేకంగా అందరినీ ఐక్యం చేసి పోరాటాన్ని సాగించాలన్నారు.

ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి తమకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నాయన్నారు. ముస్లిం విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ లు, రుణాలు రద్దు చేసి ముస్లిములను ఉద్ధరిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ముస్లిములను వెన్నులో పొడిస్తే ఈ ప్రభుత్వం ఛాతీలో పొడుస్తోందన్నారు. రైతు ఉద్యమంలో బలిదానం చేసినట్లు ప్రాణత్యాగం చేసి వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేసుకోవాలన్నారు.

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు అబ్దుల్ రహీం మాట్లాడుతూ ముస్లిం ఆస్తులను కాపాడే వక్ఫ్ చట్టాన్ని రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. రాష్ట్రంలోని 8 లక్షల ఎకరాల భూమిని లాక్కోవాలని చూస్తోందన్నారు. దానికి వ్యతిరేకంగా అందరూ ఐక్యమై ముస్లిముల ఆస్తులను, హక్కులను కాపాడుకోవాలన్నారు.

జమాతే ఇస్లామి హింద్ నాయకులు హమీద్ మొహమ్మద్ సాహెబ్ మాట్లాడుతూ రక్షకులం అన్న వారే దొంగలుగా మారారన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను పెట్టడం వక్ఫ్‌ను పటిష్ట పరచడం ఎలా అవుతుందన్నారు.

వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసే వారికి శిక్షలను తగ్గించేలా చట్టాన్ని చేశారన్నారు. వక్ఫ్‌ను కాపాడుకునేందుకు ముందుకు కదలాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఎంఎ హఫీజ్ ఖాన్, ఎస్వీ మోహన్ రెడ్డి, ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్

డిప్రెషన్‌ను ఎలా గుర్తించాలి..?

- నరముల, మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ కె.సుహృత్ రెడ్డితో ప్రత్యేక ఇంటర్వ్యూ

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

'చాలామంది డిప్రెషన్‌ను 'ఉదాసీనత, మందకత్వం' అని తక్కువ చేస్తారు. కానీ ఇది మెదడు లోపల జరిగే రసాయన మార్పుల వల్ల కలిగే మానసిక వ్యాధి. శారీరక వ్యాధిలాగా దీని కూడా చికిత్స ఉంది. దీనికి అనేక కారణాలు ఉంటాయి. ఉద్యోగ, కుటుంబ ఒత్తిడులు, ఆరోగ్య సమస్యలు, సంబంధాల లోటు, జన్యు ప్రభావం, మానసిక ఇబ్బందులు ఇవన్నీ కారణాలు కావచ్చు. మన జీవనశైలిలో నిర్లక్ష్యం కూడా ఒక ముఖ్యమైన కారణం అని' నరముల, మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ కె. సుహృత్ రెడ్డి తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు.

డిప్రెషన్ అంటే ఏమిటి దానిని ఎలా గుర్తించాలి?

డాక్టర్: చాలామంది డిప్రెషన్‌ను ఉదాసీనత, మందకత్వం అని తక్కువ చేస్తారు. కానీ ఇది మెదడు లోపల జరిగే రసాయన మార్పుల వల్ల కలిగే మానసిక వ్యాధి. శారీరక వ్యాధిలాగా దీని కూడా చికిత్స ఉంది. ముఖ్యంగా కొన్ని లక్షణాలు ఉంటాయి. నిరాశ, మౌనం, నిద్ర సమస్యలు, అలసట, జీవనంపై ఆసక్తి తగ్గిపోవడం, ఆత్మహత్య ఆలోచనలు వంటివి. ఇవి రెండు వారాలకంటే ఎక్కువ కొనసాగితే డాక్టర్‌ను సంప్రదించాలి.

ఎందుకు వస్తుంది డిప్రెషన్?

డాక్టర్: దీనికి అనేక కారణాలు ఉంటాయి. ఉద్యోగ, కుటుంబ ఒత్తిడులు, ఆరోగ్య సమస్యలు, సంబంధాల లోటు, జన్యు ప్రభావం, మానసిక ఇబ్బందులు ఇవన్నీ కారణాలవచ్చు. మన జీవనశైలిలో నిర్లక్ష్యం కూడా ఒక ముఖ్యమైన కారణంగా చెప్పవచ్చు.

ఇది నయం అవుతుందా? చికిత్స ఎలా ఉంటుంది?

డాక్టర్: అవును. డిప్రెషన్ పూర్తిగా నయం అవుతుంది. మానసిక నిపుణులు సూచించే మందులు, కౌన్సిలింగ్ ద్వారా మెదడు రసాయనాలు మళ్లీ సమతుల్యం అవుతాయి. కుటుంబం తోడ్పాటు చాలా అవసరం.

డిప్రెషన్‌కి గురైనవారు సాయం కోరటం సిగ్గుగా భావిస్తున్నారు. మీరు ఏమంటారు?

డాక్టర్ : ఇది చాలా ప్రమాదకరం. డిప్రెషన్ అనేది బలహీనత కాదు , వైద్య సహాయం అవసరమైన వ్యాధి. సాయం కోరడం ధైర్యానికి సూచకం. మాట్లాడటమే మొదటి మెట్టు.

డిప్రెషన్‌ను ఎదుర్కోవడానికి మీసూచలేమిటి?

డాక్టర్: జీవితం విలువైనది. ఒంటరిగా ఉన్నంతగా అనిపించినా మీరు ఒంటరివారు కారు. సమస్య ఉంటే పరిష్కారం తప్పక ఉంటుంది. డాక్టర్‌ని సంప్రదించండి, కుటుంబంతో మాట్లాడండి, జీవితాన్ని మళ్లీ వెలుగులోకి తీసుకురండి.

ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి - అవుకు

ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. అవుకు పట్టణంలోని ఎస్సార్‌బీసీ డివిజన్ 3లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గుంపుల వెంకటేశ్వర్లు సోమవారం ఉద్యోగ విరమణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఆర్బిసి కార్యాలయంలో గుంపుల వెంకటేశర్లుకు విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నీతి నిజాయితీ, క్రమశిక్షణ కలిగిన గుంపుల వెంకటేశ్వర్లు విరమణ పొందడం బాధగా ఉందని సహచర ఉద్యోగులు అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలానికి చెందిన గుంపుల వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉద్యోగిగా, ఓ దినపత్రికలో విలేకరిగా పని చేస్తూ మంచి గుర్తింపు పొందారన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఏడీఏ అశోక రత్నం, పగిడ్యాల మాజీ జడ్పిటిసి చిన్న బిచ్చన్న, టిడిపి నాయకులు బండి జయరాజు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ బండి రమణమ్మ, రిటైర్డ్ ఈఈ వెంకట సురేష్ బాబు, టిడిపి నాయకులు కటకం పుల్లన్న యాదవ్, రిటైర్డ్ ఎస్సై జాన్, ఎస్ఆర్బిసి డిఈ మల్లికార్జున ఏఈ శివ ప్రకాష్ రెడ్డి, వయోజన విద్య పర్యవేక్షణ అధికారి శ్రీనివాసులు మాట్లాడారు. అనంతరం గుంపుల వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుంపుల వెంకటేశ్వర్లు బంధువులు, అనధికారులు, మిత్రులు పగిడ్యాల, నందికొట్కూరు విలేకరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ గుంపుల వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సమావేశంలో పాల్గొన్న నాయకులు, మాజీ అధికారులు

మున్సిపల్ కార్మికుల దీక్షకు వైసిపి సంఘీభావం

- సమస్యను పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఉద్యమాల్లోకి.. : కౌన్సిలర్లు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలకు వైసిపి నాయకులు సంఘీభావం తెలిపారు. మున్సిపల్ కార్మికుల దీక్షలు సోమవారం నాటికి 6వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్‌లు అధ్యక్షత వహించారు. ఈ దీక్షలకు వైసిపి కౌన్సిలర్లు సంఘీభావం తెలుపుతూ కూర్చున్నారు. ఈ సందర్భంగా శిల్పా సహకార బ్యాంకు చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్‌లు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా గుణపాఠం చెప్పాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వైసిపి ఎల్లప్పుడు అండగా నిలబడుతుందన్నారు. ప్రజల కోసం ఇంత సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వానికి కనికరం లేకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒప్పుకున్న హామీలకు తక్షణమే జీవోలను విడుదల చేసి కార్మికులను, కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 4న చలో విజయవాడ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులంతా సిద్ధమని, ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి బాల దుర్గన్న, సీనియర్ నాయకులు కృష్ణయ్య, రామకృష్ణ, ఆదాము, మురళి, రాజశేఖర్, సతీష్, సిద్దయ్య, బీబీ తోపాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న వైసిపి కౌన్సిలర్‌లు

ప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు

- 700 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు చర్యలు : ఆస్పత్రి సూపరింటెండెంట్ మల్లేశ్వరి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక ప్రభుత్వ ఆసుపత్రి రూపు రేఖలు మారాయని, 700 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నంద్యాల ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ మల్లేశ్వరి తెలిపారు. సోమవారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ గతంలో నంద్యాల ఏరియా ఆసుపత్రిగా, 300 పడకలకు పరిమితమై ఉన్న పెద్దాసుపత్రి నేడు 450 పడకలతో జిల్లా ఆసుపత్రిగా పరిణితి చెందిందన్నారు. నేడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అవ్వడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 4 సూపర్ స్పెషాలిటీ విభాగాలు న్యూరాలజీ, నెఫ్రాలజీ, న్యూరో సర్జన్, యురా లజీ ఉండగా, ఇంకా గ్యాస్ట్రో ఎంట్రలాజీ, కార్డియాలజీ, అంకాలజీ సూపర్ స్పెషాలిటీ విభాగాలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. అందుకు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు పేర్కొన్నారు. అన్ని విభాగాల్లో వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న బెడ్ల సంఖ్యను 450 నుండి 700 బెడ్లు స్థాయికి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నేడు డాక్టర్స్ డే సందర్భంగా ఆమె వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

గుండెపోటుతో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - సిరివెళ్ల

వెంకటేశ్వర్లు (ఫైల్)

శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు దారం వెంకటేశ్వర్లు సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. కోటపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన దారం వెంకటేశ్వర్లు 6 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని వరి పంటను సాగు చేస్తున్నాడు. గత రెండు సంవత్సరాలు వరి పంట సాగులో నష్టాలు రావడంతో రూ. 6 లక్షల వరకు అప్పులు మిగిలాయి. పంటల సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలోనన్న మనోవేదనతో గుండెపోటు వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసపత్రికి తీసుకెళ్లేలోపే మృతి చెందాడు.

నిబద్ధతతో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి : తహశీల్దార్

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

నిబద్ధతతో చేసిన సేవలే వారికి గుర్తింపు ఇస్తాయని బనగానపల్లె తహశీల్దార్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేస్తున్న నేనావత్ వెంకట రమణమ్మ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బనగాన పల్లె తాసిల్దార్ నారాయణరెడ్డి, కోయిలకుంట్ల తాసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి అన్నారు. రమణమ్మను సిబ్బంది శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డి.టి శివరాం, ఎన్నికల డిటి మంజుల రెడ్డి, ఆర్ఐ ప్రవీణ్ నాయక్, మిట్టపల్లి సర్పంచ్ తులసి రెడ్డి, వీఆర్వోలు శివరామయ్య, ప్రసాద్, సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నేనావత్ వెంకటరమణమ్మను సన్మానిస్తున్న దృశ్యం

సేవాభావంతో వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైద్యులు సేవా భావంతో, మానవతా దృష్టితో రోగులకు వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ సూచించారు. నేడు డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఆయన ప్రజాశక్తితో సోమవారం మాట్లాడారు. వైద్య వృత్తిలో పనిచేస్తున్న వైద్యులకు, జిల్లా ప్రజలకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వైద్య వృత్తిని పవిత్రంగా భావించి ప్రజలకు మరింత వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్ కాబట్టి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలన్నారు. ప్రజలకు పలు ఆరోగ్య సూత్రాలు వివరిస్తూ, సూచనలు, సలహాలు ఇవ్వడం తోపాటు మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

ఆశా వర్కర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధు సోమవారం తెలిపారు. పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పలుకూరు-2 సచివాలయం పరిధిలో 1, చెరువుపల్లె సచివాలయం పరిధిలో 1, నందవరం-1 సచివాలయం పరిధిలో 1ఒ, నందివర్గం సచివాలయం పరిధిలో ఒక పోస్ట్ ఖాళీగా ఉందన్నారు. 10వ తరగతి పాసై, స్థానికంగా నివాసం ఉండాలని తెలిపారు. జూలై 2వ తేదీలోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు వివరాలు https://Nandyal.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు వెల్లడించారు. **రుద్రవరం :** రుద్రవరం మండలంలోని ఆలమూరు సచివాలయ పరిధిలోని ఒక ఆశా వర్కర్ పోస్టుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అమరనాథ రెడ్డి తెలిపారు. నిర్ణీత దరఖాస్తు నమూనాలను వెబ్సైట్లో పొంది పరిచారని, ఈ నెల 2వ తారీకు సాయంత్రంలోపు ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందచేయాలన్నారు.

మెడికల్ కళాశాలను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతాం

- పీజీ సీట్లకు ఎన్ఎంసికి ప్రతిపాదనలు : ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మెడికల్ కళాశాలను అన్ని రకాలుగా తీర్చి దిద్దుతామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ పేర్కొన్నారు. నేడు డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో సోమవారం పలు విషయాలను వెల్లడించారు. 2022 ఆగస్టులో ప్రారంభమైన నంద్యాల మెడికల్ కళాశాల 150 మంది విద్యార్థులతో మొదటి బ్యాచ్ తరగతులు ప్రారంభం కాగా ఈ ఏడాదికి తృతీయ సంవత్సరంలో ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో కొత్త విద్యార్థులు వస్తారన్నారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలలో 150 సీట్లు ఉన్నాయన్నారు. ఆసుపత్రిలో డిప్లొమా ఇన్ నేషనల్ బోర్డు కోర్స్, పారా మెడికల్, డిఎంఎల్‌టి, డిప్లొమా అండ్ అనస్థీషియా, డిఎంఐటీ డిప్లొమా ఇన్ మెడికల్ ఇన్స్టిట్యూషన్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ అనస్థీషియా కోర్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళాశాలలో పరిశోధన ప్రాజెక్టులకు అవకాశం కల్పిస్తూ విద్యార్థులను రీసర్చ్ కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి 25 వరకు డిహెచ్ఆర్, ఐసిఎంఆర్‌కు పంపామన్నారు. అలాగే కొత్తగా పీజీ కోర్సులకు ఎన్ఎంసికి గత నెలలో ప్రతిపాదనలు పంపామన్నారు. మెడిసిన్ సర్జరీ, ఓబిజి, పీడియాట్రిక్, అనస్థీషియా విభాగాలలో 5 సీట్లు చొప్పున 20 పీజీ సీట్లకు ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలోనే పీజీ సీట్లు మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. గర్ల్స్‌కు జి ప్లస్ 6 హాస్టల్ భవన్ సముదాయం ఉందని, దాన్ని, జి 7గా, బాయ్స్‌కు ఉన్న జి 4 భవనాన్ని జి5గా మార్చేందుకు నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. హాస్టల్‌లో కలెక్టర్ సహకారంతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. కళాశాలలో అంతర్గతంగా ఉన్న కేసి కెనాల్ లింక్ ఛానల్ బ్యూటిఫికేషన్‌కు కలెక్టర్ ద్వారా 30 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. 12 మంది ప్రొఫెసర్స్, 40 మంది అసోసియేట్ ప్రొఫెసర్‌లు ఉన్నారని చెప్పారు. 2023 మొదటి బ్యాచ్‌లో మొదటి సంవత్సరంలో 150 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 121 మంది ఉత్తీర్ణులయ్యారని, అందులో డివిఎన్ ఎస్.మహేష్ 900 మార్కులకు గాను 741 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు వెల్లడించారు.

మెడికల్ కళాశాల భవనం

సంక్షేమ పథకాలను వివరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో క్లస్టర్, బూత్, యూనిట్ కెఎస్ఎస్ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గెలిచి సంవత్సరం అవుతున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా జులై 2వ తేదీ నుండి ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం నెరవేర్చిన పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, చింతకుంట రామశేఖర్ రెడ్డి, సిద్ది సత్యం, కాంట్రాక్టర్ నన్నేబై గారి జిలాని తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దంపతులను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జాయింట్‌కలెక్టర్ డాక్టర్ బి.నవ్య

సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అర్జీదారులు సంతృప్తి పొందేలాసమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్‌లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉంటుందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసు కోవాలన్నారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగులో లేకుండా ఎప్పటికపుడు చూడా లన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు డిటికి వినతిపత్రం ఇస్తున్న వ్యకాసం నాయకులు నాగన్న, తదితరులు

సర్వేయర్ల పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సర్వే పేరుతో రైతుల నుండి విచ్చలవిడిగా డబ్బులు బస్సులు చేస్తున్నటువంటి నన్నూరు గ్రామ సచివాలయ సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్ చేశారు. సోమవారం ఓర్వకల్ డిప్యూటీ తహసీల్దార్ సతీష్ ను బాధిత రైతులతో కలిసి బి నాగన్న వినతిపత్రం సమర్పించారు. రైతుల వద్ద విచ్చలవిడిగా వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తున్న నన్నూరు సచివాలయ సర్వేయర్ల పైన విచారణ చేపట్టాలన్నారు. రూ2 వేల నుండి రూ 10వేల వరకు ఇస్తేనే సర్వే రిపోర్టు రైతులకు అందజేస్తున్నారని అన్నారు. డబ్బులు ఇవ్వనటువంటి రైతులకు మాత్రం సర్వే రిపోర్ట్ ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా వారిపై విచారణ చేసి చర్యలు తీసుకోకపోతే రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఎస్‌సి బాలికల హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి-పత్తికొండ : పత్తికొండ పట్టణంలోని ఎస్‌సి బాలికల హాస్టల్‌ను సోమవారం సహాయ సాంఘిక సంక్షేమ అధికారిబాబు ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. హాస్టల్లోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కె.బాబు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వార్డెన్ దీపికా బాయ్, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంకు ఉద్యోగ విరమణ సన్మానం

ప్రజాశక్తి- సి బెళగల్

సి బెళగల్ హైస్కూల్ లో పనిచేస్తున్న హెచ్ఎంఎస్ అబ్దుల్ అజీమ్‌కు సోమవారం ఉద్యోగ విరమణ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి ఉపాధ్యాయులు, సహచర ఉద్యోగులు అధిక మొత్తంలో హాజరు అయ్యారు. ఇక్కడే పాఠశాలకు హెచ్ఎంగా ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ప్రతి ఉద్యోగికి పదవివిరమణ తప్పనిసరి అని విధుల్లో విద్యార్థులను తీర్చి దిద్దితే భవిష్యత్తులో ఆ విద్యార్థులు స్థిరపడితే మనమంతా వారికి గుర్తుండని, పోతామని ఈ సందర్భంగా పలువురు వ్యాఖ్యానించారు.

హెచ్ఎంకు సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు , పాఠశాలలో పనిచేస్తున్న నైట్ వాచ్మెన్లకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం ప్రభుత్వ పాఠశాల ఆయాలు మరియు నైట్ వాచ్మెన్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు వాచ్మెన్‌లకు గత ఐదు నెలల నుండి వేతనాలు రావటం లేదన్నారు. తల్లివందనం పథకం కింద ప్రతి విద్యార్థి నుండి రూ. 2000 జిల్లా కలెక్టర్ అకౌంట్లో ఉన్నాయని ఆ నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేతనాల కింద బడ్జెట్ వచ్చిన ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికుల అకౌంట్లో జమ కాలేదన్నారు. వీరి పెండింగ్ సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సుధాకరప్ప ఏసు నైట్ వాచ్మెన్ సంఘం జిల్లా నాయకులు రాజు ఆయాల యూనియన్ నుండి జిల్లా నాయకులు బజారమ్మ, సుశీలమ్మ లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు.సోమవారం ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఓల్డ్ సిటీ కమిటీ 3వ నగర మహాసభ సుర్జీత్ భవన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులు కార్మిక శాఖ నుండి ఎఎల్ఓలు హేమద్రి ,షామీర్ మాట్లాడారు. ప్రతి కార్మికుడు శ్రామిక కార్డు కలిగి ఉండాలని భవన నిర్మాణ సంక్షేమ బోర్డును సంక్షేమ పథకాలను ప్రభుత్వం త్వరలో అమలు చేసే ప్రయత్ని స్తామన్నారు. పెండింగ్ క్లైమ్ లన్నీ త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. ఆతరువాత జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. గౌస్‌దేశాయ్ , నగర ఉపాధ్యక్షులు రాజ శేఖర్ ,సిఐటియు, నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కాజా పాషా మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు కోసం కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు కోసం చాలా కాలం నుండి పోరాటం చేస్తే 1960లో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేస్తే మనకు కేంద్రం రాష్ట్రంలో వామపక్ష పార్టీల సహకారంతో ఏర్పడిన యుపిఎ వన్ గవర్నమెంట్ ఉన్నందున మన రాష్ట్రంలో 2005వ సంవత్సరంలో అమలు చేశారన్నారు. ఆ తర్వాత అధికారాన్ని చేపట్టిన ప్రభుత్వాలు వారి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ సంక్షేమ బోర్డును ఖాళీ చేశారని కార్మికులను మోసం చేశారని విమర్శించారు, అధికారం కోసం ప్రజా సంకల్ప యాత్ర పేరుమీద పాదయాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి కార్మికులకు న్యాయం చేస్తానని వారి హక్కులు కాపాడతానని నమ్మబలికి అధికారం చేపట్టిన తర్వాత ఇసుకను బ్యాన్ చేసి కార్మికుల కడుపు కొట్టారని, ఉపాధి కోల్పోయిన కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. జీవో నెంబర్ 17 తెచ్చి కార్మికులను మోసం చేయడమే కాకుండా 12,14 సర్కులర్‌ను తెచ్చి సంక్షేమ బోర్డులోని కార్మికుల కష్టార్జితాన్ని దోచుకున్నారని, కార్మిక హక్కులను కాలరాస్తూ కరోనా సమయంలో కూడా కార్మికులపై కరుణ చూపకుండా మోసం చేశారని విమర్శించారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తానని నమ్మించి ఓట్లు వేయించుకున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకుని సంబరాలు జరుపుకున్నారని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టినప్పటి నుండి కార్మికుల పక్షాన కాకుండా పెట్టుబడిదారులే నిజమైన ఉత్పత్తి దారులని కార్పొరేట్ ల పెట్టుబడిదారుల జీత గాడిలాగా మారారన్నారు. మహిళా కార్మికులను కోటీశ్వరులను చేస్తానని పి4 పద్ధతిని అందుకే అమలు చేస్తానని కార్పొరేట్ లకు పారిశ్రామికవేత్తలకు లాభాలు వచ్చే రకంగా విధానాలను అమలు చేస్తూ కార్మిక చట్టాలను రద్దుచేస్తున్నారన్నారు. కార్మిక కోడ్లను అమలు చేయాలని చూస్తున్న మతోన్మాద కార్పొరేట్ బిజెపి ప్రభుత్వం కనుసన్నల్లో పరిపాలన చేస్తున్నారని తెలిపారు. అందుకే భవన నిర్మాణ కార్మికులు ఇట్లాంటి మోసపూరితమైన ప్రభుత్వాల అబద్ధపు మాటలు నమ్మకుండా ఐక్యమత్యంతో చైతన్య పూర్వకంగా సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం పోరాటం చేయాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలు,సహజ మరణానికి రూ. ఐదు లక్షల , పెళ్లికి రెండు లక్షల, కాన్పులకు రూ.లక్ష, ఇఎస్ఐ హాస్పిటల్ ద్వారా వైద్యాన్ని అందించాలన్నారు. 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మి కునికి రూ.పదివేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేయా లన్నారు. ఆ తర్వాత నూతన కమిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షులుగా సి.నాగరాజు, నగర ప్రధాన కార్యదర్శిగా కాజా పాషా, నగర ఆఫీస్ బేరర్స్‌గా అబ్దుల్ దేశాయ్, మాబుసా,షేక్షావలి, ఇమాం, మూస, లక్ష్మన్న, ఇర్ఫాన్,సామేలు, షేకమాద్, ఖలీల్, గౌస్, ముత్తు, కాశీ, కమిటీల అధ్యక్ష కార్యదర్శులు నగర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ మైమూద్, రామకృష్ణ, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌస్ దేశాయ్

నూతన అధ్యక్ష కార్యదర్శులు

తక్కువ ధరకు బంగారం పేరుతో మోసం

-అదే ముఠా పోలీసుల అవతారం -నలుగురు నిందితులు అరెస్టు చేసిన పోలీసులు

- రూ.7 కోట్ల 82 లక్షలు నగదు నాలుగు కార్లు, 2 క్యాష్ కౌంటింగ్ మిషన్లు, పోలీసు లఠీలు, బేడీలు, తల్వారు, నకుల్ డస్టర్స్, ఐదు సెల్ ఫోన్లు, ల్యాప్టాప్ నకిలీ గోల్డ్ బిస్కెట్లు, స్వాధీనం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్: తక్కువ ధరకే బంగారాన్ని ఇస్తామంటూ మోసం చేస్తున్న ముఠాను కర్నూలు మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారని కర్నూలు డిఎస్పి జె బాబుప్రసాద్ అన్నారు. కర్నూలు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను వెల్లడించారు. డిఎస్పి కథనం మేరకు... నెల్లూరు జిల్లా, కావలికి చెందిన పోతురాజు రతన్ కుమార్, పాలకుర్తి జస్వంత్, పోతురాజు శాంతి పవన్ కుమార్, కట్ట శ్రీకాంత్ అలియాస్ విశ్వనాథ్ పోతురాజు శాంతి పవన్ కుమార్ అనే వ్యక్తులతో కూడిన ముఠా విజయవాడ సూర్యారావుపేటకు చెందిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ ను సదరు ముఠా మార్చి మొదటి వారంలో కలిసి తక్కువ ధరకే బంగారం విక్రయిస్తామని చెప్పడంతో ఆశపడిన బాధితుడు తన వద్ద ఉన్న రూ.7 కోట్ల,32 లక్షలు బ్యాంకు ద్వారా ముఠాకు అందజేశారు. తాము మోసపోయామని తెలుసుకున్న బాధితుడు వారిని నిలదీయగా జూన్ 18న కర్నూలు లోని పావని లాడ్జిలో మాట్లాడదామని పిలిపించుకుని బాధితున్ని చితకబాది అతని వద్ద ఉన్న మరో రూ 50,000 దౌర్జన్యంగా లాగేసు కున్నారు. ఈ మేరకు బాధితుడు అదే రోజు కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో వచ్చి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం కర్నూలు మూడో పట్టణ సిఐ పి.శేషయ్య, ఒకటవ పట్టణ సిఐ నాగ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు నెల్లూరు జిల్లా కావలిలో ఉన్నట్లు సమాచారం రాగా ఈనెల 26న ఐదవ ముద్దాయి దేవరకొండ సుధీర్ ఇంటిని శోధించగా అక్కడ విషయం తెలుసుకున్న నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. ఆ ఇంటిలో రెండు క్యాష్ కౌంటర్ మిషన్లు, రెండు పోలీసు లాఠీలు, హ్యాండ్ కఫ్స్ విత్‌కీ, పెద్ద కత్తి, 2 నకుల్ డస్టర్స్, ఐదు సెల్ ఫోన్లు, హెచ్ పి ల్యాప్టాప్, రెండు వాకి టాకీలు రెండు పోలీసు యూనిఫార్మ్, రూ. 40000 నగదు, నంబర్లేని బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సాక్షాధారాలు రూపుమాపకుండా ఉండేందుకు రెండు ఇళ్లను కూడా స్థానిక తహశీల్దారు సమక్షంలో సీజ్ చేశామన్నారు. సోమవారం కర్నూలు నగరంలోని దేవనగర్, ఎంఎస్9 లాడ్జి, రూమ్ నెంబర్ 201 లో సదరు నిందితులను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి నాలుగు చిన్న ఫోన్లు, మూడు స్మార్ట్ ఫోన్లు, 16 చిన్న నకిలీ బంగారు బిస్కెట్లు, 15 పెద్ద నకిలీ బంగారు బిస్కెట్లు, రూ.6 లక్షల నగదు, మూడు కార్లను సీజ్ చేశామన్నారు. నిందితులు దేవరకొండ సుధీర్, పీటర్ పాల్, శివకుమార్ రెడ్డి పరారీ లో ఉన్నారన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

పోలీసు అవతారంలో దొంగలు : నిందితులు కుదుర్చుకొని నగదు తీసుకునే సమయంలో అదే ముఠాకు చెందిన కొంతమంది పోలీసు అవతారంలో ప్రత్యక్షమై దాడులకు పూనుకున్నట్లు హంగామా సృష్టిస్తారు అన్నారు. తద్వారా బంగారు కోసం వచ్చిన బాధితులు అక్కడికక్కడే అన్ని పారేసి భయంతో పారిపోతారని, ఆపై మూట ఆ సొమ్మును మొత్తం స్వాధీనం చేసుకొని అక్కడి నుంచి ఉడాయిస్తారు. ఇలాంటి నేరాలు ప్రధానంగా కర్నూలు, అనంతపురం ,నెల్లూరు జిల్లాల్లో ఎక్కువగా జరిగాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యాశకు పోయి బంగారం పేరుతో మోసపోవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్ఐ బాల నరసింహుడు, హెడ్ కానిస్టేబుల్స్ వాసు, సుంకన్న, రంగారావు, కానిస్టేబుల్స్ చంద్రబాబు నాయుడు, కిషోర్ శేఖర్ నాగరాజు తిరుమలేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కంటి సమస్యలు- జాగ్రత్తలు

ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ డి.శాంతకుమారి

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

అన్ని వయసుల వారికి వచ్చే కంటి సమస్యలపై జాగ్రత్తలు అవసరమని ప్రశాంతి హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు, కార్నియా , ఫకో రిఫ్రాక్టివ్ సర్జన్ డాక్టర్ డి.శాంతకుమారి అన్నారు. డాక్టర్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు.

పిల్లలలో వచ్చే కంటి సమస్యలు: కొంతమంది పుట్టిన పిల్లలలో కంటి నుండి ముక్కుకు వచ్చే ద్వారం మూసుకుపోవడం వల్ల కంటిలో నీళ్ళు కారడం, పుసుల్లు కడుతాయి. ఇది తెలియక కొంతమంది తల్లిదండ్రులు బయట చుక్కల మందులు వాడుతుంటారు. ఇది సరైనది కాదు. కంటి డాక్టరును సంప్రదిస్తే పరీక్షించి ఏం చేయాలో చెప్తారు. దానిని డాక్టర్ సలహాతో మసాజ్ చేయడం ద్వారా తెరుచుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటి పరిస్థితిలలో చిన్నపిల్లలకు అన్నం తినడం లేదని, మారం చేస్తున్నారని, తల్లిదండ్రులు ఉద్యోగాలు చేయాల్సి రావడంతో , స్కూల్స్ వారు హోంవర్క్‌లను సెల్ఫోన్లోనే పంపడం ద్వారా పిల్లలు సెల్ ఫోన్లు, టీవీ, ట్యాబ్ లకు అలవాటు పడుతున్నారు. దీని ద్వారా పిల్లలు స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉండి కంటి సమస్యలు అధికమై ప్రమాదకర పరిస్థితిలోకి నెట్టివేస్తున్నాం. దీని ద్వారా కళ్ళు లాగడం, త్వరగా అలసిపోవడం, తలనొప్పి రావడం, రాత్రి వేళలో కలలు పట్టడం వంటి వస్తుంటాయి. అలాంటివి ఉన్నప్పుడు కంటి డాక్టరును సంప్రదించాలి. అప్పుడు పిల్లల్లోని చూపును పరీక్షించి వారికి తగిన చికిత్సను అందించి ఎలాంటి కంటీ

అద్దాలను వాడాలో చెప్తారు. మరి కొంతమంది పిల్లలలో మేనరిక వివాహాల వల్ల, తల్లిగర్భవతిగా ఉన్నప్పుడు జ్వరం ఇన్ఫెక్షన్స్ వంటివి రావడం ద్వారా కొద్దిమందికి పిల్లలలో శుక్లాలు వచ్చే అవకాశం ఉంటుంది. వీరు డాక్టర్‌నే సంప్రదించాలి కంటిని పరీక్షించుకోవాలి. వాతావరణ మార్పుల వల్ల పిల్లలలో కళ్లకు ఇన్ఫెక్షన్స్ వచ్చి కళ్ల ఎర్ర బడటం, రుద్దుతూ ఉంటారు. అలా ఎక్కువగా కంటిని రుద్దడం వల్ల నల్ల గుడ్డు వంగిపోతుంది. దాని ద్వారా కూడా చూపు తగ్గడానికి అవకాశం ఉంటుంది. కనుక డాక్టర్‌ను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. బయటి ఆప్టికల్ మందుల షాపులతో సమస్య పరిష్కారం కాదు. కంటి చూపు 15 నుంచి 20 యేళ్ల మధ్య పెరుగుతూ ఉంటుంది. పిల్లల్లో వచ్చే సమస్యలను త్వరగా గుర్తించి సరైన కంటి అద్దాలు వాడుతూ నిరంతరం చెక్ చేపించుకోవాలి.

యువతలో కంటి సమస్యలు: 20 ఏళ్లు పైబడిన వారు ప్రస్తుత పరిస్థితుల్లో తమ ఉద్యోగరీత్యాను ఇతర కారణాల వల్ల కంప్యూటర్ మీదే ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. ఆరు గంటలకుపైగా నిరంతరాయంగా కళ్ళు ఆర్పకుండగా పనిచేస్తూ ఉంటే కంప్యూటర్ నుంచి వచ్చే కాంతి వల్ల కంటిలోని రెటీనాను దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఇలాంటి వాళ్ల ప్రతి 20 నిమిషాలకు ఒకసారి కంటిని ఆర్పుతూ ఉండాలి. దాని ద్వారా నల్ల గుడ్డు పై ఉన్న నీటి పొరస్ప్రెడ్ కావడం వల్ల కంటికి వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఆరు గంటల కంటే ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు పని చేయాల్సి వస్తే కంటి డాక్టర్ సూచించే చుక్కల మందులు వాడితే కంటికి మంచిది. 20 నుంచి 40 సంవత్సరాల మధ్యవారికి లాసిక్ పద్దతిలో కంటి మీదే సరిచేసి అద్దాలను అమర్చుతారు. బిపి షుగర్ వ్యాధిగ్రస్తులు నిరంతరాయంగా కంటి పరిక్షలు చేయించుకోవాలి. 40 సంవత్సరాల పైబడిన వారికి బిపి షుగర్ వస్తున్నాయి. వీరు తరుచూ కంటి పరీక్షలు చేయించుకోవాలి. డయాబెటిక్ రెటినోపతి వల్ల రక్తనాళాల్లో మార్పు చెంది రెటీనా దెబ్బతింటుంది. వెంటనే రక్తం చిట్లి చూపు తగ్గిపోతుంది. కంటిలోనే లేజర్ పెట్టి అవి పెరగకుండా చూడవచ్చు. వీటి వల్ల రెటీనా అనేది దెబ్బతినే అవకాశం ఉంటుంది.

వయసుతో పాటు కంటిలో కూడా మార్పుల వల్ల వృద్ధులకు కంటి శుక్లాలు వస్తాయి. ఆధునిక పద్ధతుల్లో పరీక్షలు చేయించు కుని, ఆపరేషన్ చేయించు కోవచ్చు.

డాక్టర్ డి.శాంతకుమారి

వెర్టిగో కారణాలు-లక్షణాలు

డాక్టర్ కె. హేమంత్ కుమార్ సూచనలు, సలహాలు

వెర్టిగో అనేది ఒక రకం తల తిరుగుట, ఇది చుట్టూ ఉన్న వస్తువులు గిరగిర తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. ఇది ఒక లక్షణం మాత్రమే, ఇది తలనొప్పి, సంతులనం కోల్పోవడం లేదా అస్థిరతతో సహా ఉండవచ్చు.

వెర్టిగో యొక్క లక్షణాలు: వెర్టిగో సమస్య ఉన్న వారిలో మొదటగా కనిపించే లక్షణం తల తిరగడం మరియు పరిసరాలు గిర్రున తిరిగినట్టు అనిపించడంతో పాటు:

- వణుకు, వినికిడి శక్తి తగ్గడం, రోజు వారి పనుల్లో అంతరాయం, విపరీతమైన తలనొప్పి, నడుస్తున్నప్పుడు తూలి పడడం, కళ్లు తిరగడం

కంటి చూపు మసకబారడం, జ్ఞాపకశక్తి లోపించడం, స్పష్టంగా ఆలోచించడం, ఏకాగ్రత లేదా సమాచారాన్ని గుర్తుంచుకోవడం కష్టం అవుతుంది.

వెర్టిగో సమస్యకు గల కారణాలు:

- తరచుగా మానసిక ఒత్తిడికి గురికావడం, - పార్శ్వపు నొప్పి
- బ్రెయిన్ స్ట్రోక్ , తలకు ఏదైనా గాయం అవ్వడం
- ఎక్కువసేపు ఎండలో లేదా పొల్యూషన్ కలిగిన వాతావరణంలో తిరగడం
- పోషకాహార లోపం కారణంగా కూడా చాలా మందిలో వెర్టిగో భావన కలుగుతుంది.
- సరైన సమాయానికి ఆహారం తీసుకోకపోయిన రక్తంలో చెక్కర స్థాయిలు తగ్గి తల తిరిగినట్టు అనిపిస్తుంది.
- రక్త ప్రవాహంలో మార్పులు అనేవి కూడా వెర్టిగోకు కారణాలుగా చెప్పవచ్చు. కొన్ని సార్లు నరాలు నెమ్మదిగా స్పందిస్తాయి. ఈ సమయంలో రక్తప్రసరణలో మార్పులు రావడం వల్ల వెర్టిగో వస్తుంది.
- చెవి లోపల ఇన్ఫెక్షన్లు లేదా మైగ్రేన్ ఉన్నవాళ్లకి వెర్టిగో వచ్చే ఛాన్స్ ఉంది. కొన్ని సార్లు మైగ్రేన్ లేనివాళ్లకి కూడా వెర్టిగో రావొచ్చు.
- తక్కువ నీటిని తాగడం వల్ల శరీరంలో అవయవాలు పనిచేయకపోవడం వలన కూడా వెర్టిగో వస్తుంది.
- విటమిన్ బి-12 లోపం ఉన్నా, ఎనీమియా సమస్యతో బాధపడే వారిలోనూ తల తిరుగుతుంది. కొన్నిరకాల న్యూరలాజికల్ డిజార్డర్స్, సర్వైకల్ స్పాండిలైటిస్, గుండె సమస్యలు కూడా వెర్టిగోకి కారణమవుతాయి.

వెర్టిగో రకాలు : వర్టిగో ప్రధానంగా పెరిఫెరల్ వర్టిగో, సెంట్రల్ వర్టిగో అని రెండు రకాలు.

1. పెరిఫెరల్ వర్టిగో: ఈ సమస్య చాలామందిలో సర్వసాధారణం. చెవిలో ఉండే లోపలి చెవి గాని లేదా వినికిడికి సంబంధించిన నరం ప్రభావితమైతే దానిని పెరిఫెరల్ వర్టిగో అంటారు.

2. సెంట్రల్ వెర్టిగో: మెదడులోని ముఖ్య భాగమైన సెరిబెల్లం దెబ్బతినడం వల్ల సెంట్రల్ వెర్టిగో సమస్య తలెత్తుతుంది. మెదడుకు ఏదైనా ఇన్ఫెక్షన్ సోకినప్పుడు ,లేదా రక్త ప్రసరణ వ్యవస్థ దెబ్బతినడం వల్ల, లేదంటే తలకు ఏదైనా గాయాల వల్ల కూడా సెంట్రల్ వెర్టిగో రావచ్చు. సాధారణంగా సెంట్రల్ వెర్టిగో ఉన్నవారు నడవడానికి ఇబ్బంది పడుతుంటారు.

వెర్టిగో నివారణ చర్యలు:

వెర్టిగో సమస్యతో బాధపడుతున్న వారు ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

- యోగా, నడకా వంటి సున్నితమైన వ్యాయామాలు చేస్తూ ఉండడం
- శరీరం డీ హైడ్రేషన్‌కు గురికాకుండా అవసరమైన స్థాయిలో ద్రవాలు తీసుకోవడం
- ఒత్తిడిని, మానసిక ఆందోళనలను దూరంగా ఉండడం
- ప్రశాంతంగా జీవించేందుకు , కుటుంబంతో ఆనందంగా ఉండేందుకు ప్రయత్నించడం
- మెడ , శరీరానికి సంబంధించిన కొన్ని ఆకస్మిక కదలికలను నివారించుకోవడం
- ధూమపానం , మద్యపానం మానేయడం , కెఫిన్ ఉన్న డ్రింక్స్‌ను ఎక్కువ తీసుకోకపోవడం
- తల యొక్క ఆకస్మిక, వేగవంతమైన కదలికలను నివారించడం
- వెర్టిగో సమస్యతో తీవ్రమైన ఇబ్బంది కలిగినప్పుడు వెంటనే ఒక గదిలోకి వెళ్లిపోయి సాధ్యమైనంత వరకు విశ్రాంతి తీసుకోవడం మంచిది
- వెర్టిగో ఉన్నవారు తలను కాస్త ఎత్తుగా పెట్టి నిద్రించడం వల్ల ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.
- అధిక శబ్దాలతో , తీవ్రభయాందోళనలకు, మానసిక కల్లోలాలకు కారణమయ్యే సినిమాలు చూడడం నియంత్రించుకోవాలి

వెర్టిగో సమస్యకు సరైన సమయంలో చికిత్స చేయకపోతే, తీవ్రమైన పరిణామాలను దారితీస్తుంది. ఎక్కువ సేపు వెర్టిగో లక్షణాలు ఉన్న, వెర్టిగోతో పాటు ఛాతీలో నొప్పి గాని, గుండెలో దడ గాని, లేదా తలనొప్పి గాని, నడుస్తుంటే తూలడం, చూపులో తేడా వచ్చినా, ఒక చెయ్యి, కాలు బలహీనమైనా లక్షణాలను గమనించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

చికిత్స: కారణాన్ని బట్టి మందులు (వెర్టిగో సప్రెస్ చేయడానికి, వాంతులు తగ్గించడానికి)

- తగిన వ్యాయామాలు,డీహైడ్రేషన్ ఉంటే తగిన ద్రవాలు ఇవ్వడం, - కొన్ని సందర్భాల్లో మెడికల్ లేదా సర్జికల్ ఇంటర్వెన్షన్ అవసరమవచ్చు

ముగింపు: వెర్టిగో సాధారణంగా భయపడాల్సినది కాదు. దీని వెనుక ఉన్న కారణాన్ని గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే చాలా వేగంగా అదుపులోకి వస్తుంది. తల తిరుగుడు సమస్యను చిన్నదిగా తీసుకోకుండా నిపుణులను సంప్రదించడం మంచిది.

మరిన్ని వివరాల కోసం

- డాక్టర్ కె. హేమంత్ కుమార్, ఎండి, డిఎం కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ కర్నూల్ హార్ట్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్. సంప్రదించండి...

గుండె నొప్పా? గ్యాస్ట్రిక్ మంటేనా?

- చిన్న నిర్లక్ష్యం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టొచ్చు!

-ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, డాక్టర్ నగరూరు సంజీవ్ కుమార్

'హార్ట్ బర్న్‌కి మందులతో తాత్కాలిక ఉపశమనం కలుగవచ్చు. గుండెపోటు అయితే,గ్యాస్ట్రిక్ మంట, గుండె నొప్పి మధ్య తేడా తెలియక తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదు, ఆరోగ్యంపై నిర్లక్ష్యం కాకుండా, సకాలంలో వైద్య సలహా తీసుకోవాలి.' అని **ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నగరూరు సంజీవ్ కుమార్ తెలిపారు. ఆయన మాటల్లో.....**

అలసట, ఛాతిలో మంట, గుండెనొప్పి వంటి సమస్యల్ని ఎక్కువ మంది గ్యాస్ట్రిక్ సమస్యలుగా భావించి మందులు వాడుతూ వాస్తవిక కారణాన్ని గుర్తించకపోతున్నారు. ఎసిడిటి వల్ల కలిగే మంటను, హార్ట్ బర్న్‌ను హృదయ సంబంధిత లక్షణాలుగా గుర్తించకపోవడం వల్ల కొన్నిసార్లు ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోంది. గుండెపోటు ప్రారంభ లక్షణాలు, ఎసిడిటీతో కలిగే లక్షణాలతో చాలా వరకు పోలి ఉంటాయన్నారు. ఎడమ వైపు ఛాతిలో బిగుతుగా ఉండటం, దవడ, భుజం, వీపు లేదా చేతులవైపు నొప్పి వ్యాపించడం. వంటివి గుండెపోటు సంకేతాలు కావొచ్చు. యాంటాసిడ్స్ వాడినా కూడా మంట తగ్గకపోతే వెంటనే వైద్య సలహా తీసుకోవాలి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చల్లని చెమట, వికారం, అలసట లాంటి లక్షణాలు కనిపిస్తే ఇది గుండె సమస్యకు హెచ్చరిక కావొచ్చు. గుండెపోటు అనుమానం ఉన్నప్పుడు తక్షణమే వైద్య పరీక్షలు చేసుకోవాలి. రక్తపరీక్షలు, టూ డి ఎకో లాంటి టెస్టులు ద్వారా నిర్ధారణ చేసుకుని, సమయానికి చికిత్స తీసుకుంటే ప్రమాదం తప్పించొచ్చు. హార్ట్ బర్న్ అని నిర్లక్ష్యం చేస్తే, హార్ట్ స్ట్రోక్‌గా మారవచ్చు.

మధు మేహం -జాగ్రత్తలు

డయాబెటాలజిస్ట్, డాక్టర్ బి. అమ్రిత సాయి సూచనలు సలహాలు

ఇవాళ రేపు ప్రతి ఇంట్లోను చక్కెర వ్యాధి గ్రస్తులు ఎక్కువగా కనిపిస్తున్నారు. భారతదేశంలో సర్వసాధారణంగా ఈ సమస్య కనిపిస్తూ ఉంది . మధుమేహం వచ్చిన వారు రోజూ మందులు వాడుకుంటూ,వాకింగ్ ఇతర వ్యాయామాలు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ఆవలంభిస్తూ ఉంటారు. డయాబెటీస్ వస్తే సరే, మరి ఇది అసలు రాకుండా ఉండాలంటే ఏం చేయాలి. ఎలాంటి జీవన విధానాన్ని అనుసరించడం వల్ల దీని బారిన పడకుండా ఉండవచ్చు. ఇటువంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. డయాబెటిక్ కుటుంబ చరిత్రలు ఉన్నవారు తప్పకుండా వీటిని అనుసరించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. బరువు పెరగకుండా చూసుకోవాలి. ఒకవేల ఊబకాయంతో బాధ పడుతున్నట్లయితే దాన్ని తగ్గించుకునేందుకు తగిన జీవన విధానాన్ని అవాలంభించాలి. శారీరక శ్రమను పెంచుకోవడం, ఆహార నిబంధనలతో మెల్లిగా మీ వయసుకు తగ్గ బరువుకు చేరుకోవాలి. ఆహారంలో ఎక్కువ సరళమైన కార్బో హైడ్రేట్స్‌ను తీసుకోకండి. చక్కరలు అధికంగా జ్యూసులు, శీతల పానియాలకు దూరంగా ఉండండి. ప్రాసెస్డ్ ఫుడ్స్, వేయించిన పదార్థాలను తగ్గించండి. ట్రాన్స్ ఫ్యాట్లు అధికంగా ఆహారాలను తినకండి ఆహారం తినేటప్పుడు బాగా నమిలి తినాలి. దీనివలన ఇన్సులిన్ సెన్సివిటి తగ్గకుండా ఉంటుంది. ఒత్తిడిని తగ్గించుకోండి. ఎక్కువగా రోజులపాటు ఒత్తిడిని ఎదుర్కొనడం వలన దాని ప్రభావం శరీరపు రోగనిరోధక వ్యవస్థ మీద, హార్మోన్ల విడుదల మీద పడుతుంది. దీన్ని నియంత్రించుకోవటానికి యోగ, ధ్యానం లాంటివి చేయాలి. కపాలభాటి, అనులోమ విలోమ ప్రాణాయామలతో మంచి ఫలితాలు ఉంటాయి. వారానికి రోజుకు తక్కువలో తక్కువ 150 నిమిషాలైనా వ్యాయామం ఉండేలా చూసుకోవాలి. వాకింగు, రన్నింగు, జాగింగు, స్విమ్మింగు, స్విప్పింగు వంటివి చేయాలి. మీరు ఆఫీసుల్లో పనిచేసుకునేవారైతే ఎక్కువ సమయం ఒకటే పొజీషన్లో కూర్చుని అలా ఉండి పోకండి అరగంటకు ఒకసారైనా కుర్చీ నుంచి లేచి నాలుగు అడుగులు వేయండి. ఆరోగ్యకరంగా ఉండాలంటే మద్యపానానికి, ధూమపానానికి దూరంగా ఉండాల్సిందే అని గుర్తించుకోండి.

డాక్టర్ ఎస్.సంజీవ్ కుమార్

డాక్టర్ బి.అమ్రిత సాయి

గర్భధారణలో థైరాయిడ్ వ్యాధి లక్షణాలు

-మానసిక ఎదుగల ఉండదు-ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ బి.భరత్ సూచనలు

'గర్భధారణలో థైరాయిడ్ వ్యాధి తల్లి ఆరోగ్యంతో పాటు ప్రసవానికి ముందు, తరువాత బిడ్డ ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. 111 థైరాయిడ్ రుగ్మతలు ప్రసవ వయస్సులో ఉన్న స్త్రీలలో ప్రబలంగా ఉంటాయి. ఈ కారణంగా సాధారణంగా గర్భధారణలో లేదా ప్రసవం తర్వాత ముందుగా ఉన్న వ్యాధిగా కనిపిస్తాయి.' అని **ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ బి.భరత్ తెలిపారు. ఆయన మాటల్లో....**

డాక్టర్ బి.భరత్

121 గర్భధారణలో సరిదిద్దని థైరాయిడ్ పనిచేయకపోవడం పిండం, తల్లి శ్రేయస్సుపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. థైరాయిడ్ పనిచేయకపోవడం హానికరమైన ప్రభావాలు గర్భం , ప్రసవానికి మించి విస్తరించి పిల్లల ప్రారంభజీవితంలో నాడీ మేధో అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. థైరాక్సిన్ -బైండింగ్ గ్లోబులిన్ పెరుగుదల, ప్లాసెంటల్ టైప్ 3 డియోడినేస్ పెరుగుదల, పిండానికి తల్లి థైరాక్సిన్, ప్లాసెంటల్ బదిలీ కారణంగా, గర్భధారణ సమయంలో థైరాయిడ్ హార్మోన్ల డిమాండ్ పెరుగుతుంది. థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తిలో అవసరమైన పెరుగుదల అధిక మానవ కోరియోనిక్ గోనాడోట్రోపిన్ సాంద్రతల ద్వారా సులభతరం చేయబడుతుంది. ఇది టిఎస్‌హెచ్ గ్రాహకాన్ని బంధిస్తుంది. తల్లి థైరాయిడ్‌ను ప్రేరేపిస్తుంది. ఇది తల్లి థైరాయిడ్ హార్మోన్ సాంద్రతలను దాదాపు 50శాతం పెంచుతుంది. 131 థైరాయిడ్ పనితీరులో అవసరమైన పెరుగుదలను తీర్చలేకపోతే, ఇది గతంలో గుర్తించిన (తేలికపాటి) థైరాయిడ్ రుగ్మతను మరింత తీవ్రతరం చేసి గర్భధారణ థైరాయిడ్ వ్యాధిగా స్పష్టంగా చూపించవచ్చు. ప్రస్తుతం, థైరాయిడ్ పనిచేయకపోవడం కోసం స్క్రీనింగ్ ప్రయోజనకరంగా ఉందని సూచించడానికి తగినంత ఆధారాలు లేవు, ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్ సప్లిమెంటేషన్‌తో చికిత్స అధిక చికిత్సకు గురయ్యే ప్రమాదం ఉంది. మహిళలు ప్రసవించిన తర్వాత, దాదాపు 5శాతం మంది ప్రసవానంతర థైరాయిడి టిస్‌ను అభివృద్ధి చేస్తారు. ఇది తొమ్మిది నెలల తర్వాత వరకు సంభవించ వచ్చు. ఇది స్వల్పకాలిక హైపర్ థైరాయిడిజం , తరువాత హైపోథైరాయిడిజం ద్వారా వర్గీకరించబడుతుంది. 20-40శాతం మంది శాశ్వతంగా హైపోథైరాయిడ్‌గా ఉంటారు.

పుట్టుకతో వచ్చే హైపోథైరాయిడిజం

పుట్టుకతోనే థైరాయిడ్ హార్మోన్ లోపం ఏర్పడటమే కంజెనిటల్ హైపోథైరాయిడిజం అంటే, పుట్టిన తర్వాత చాలా నెలలు చికిత్స చేయకపోతే, తీవ్రమైన కంజెనిటల్ హైపోథైరాయిడిజం పెరుగుదల వైఫల్యం, శాశ్వత మేధో వైకల్యానికి దారితీస్తుంది. కంజెనిటల్ హైపోథైరాయిడిజంతో జన్మించిన శిశువులు ఎటువంటి ప్రభావాలను చూపించకపోవచ్చు లేదా తేలికపాటి ప్రభావాలను ప్రదర్శించవచ్చు, ఇవి తరచుగా సమస్యగా గుర్తించబడవు. గణనీయమైన లోపం వల్ల అధిక నిద్ర పాలివ్వడంలో ఆసక్తి తగ్గడం, కండరాల స్థాయి తగ్గడం, తక్కువ లేదా బొంగురుగా ఏడుపు, తరచుగా మలవిసర్జన లేకపోవడం, గణనీయమైన కామెర్లు , తక్కువ శరీర ఉష్ణోగ్రత ఏర్పడవచ్చు.

పుట్టుకతో వచ్చే హైపోథైరాయిడిజానికి కారణాలు అయోడిన్ లోపం , థైరాయిడ్ గ్రంథిలో అభివృద్ధి లోపం, జన్యుపరమైన లోపం లేదా తెలియని కారణం వల్ల కావచ్చు. చికిత్సలో నోటి ద్వారా రోజువారీ మోతాదులో థైరాయిడ్ హార్మోన్ (థైరాక్సిన్) ఉంటుంది. చికిత్స సరళమైనది, ప్రభావవంతమైనది , చవకైనది కాబట్టి, అభివృద్ధి చెందిన ప్రపంచంలో చాలా వరకు పుట్టుకతో వచ్చే హైపోథైరాయిడిజాన్ని గుర్తించడానికి రక్త థైరాయిడ్ సిమ్యులేటింగ్ హార్మోన్ స్థాయిలతో నవజాత శిశువుల స్క్రీనింగుకు ఉపయో గిస్తాయి. థైరాక్సిన్‌తో సరిగ్గా చికిత్స పొందిన పుట్టుకతో వచ్చే హైపోథైరాయిడిజం ఉన్న చాలా మంది పిల్లలు అన్ని విధాలుగా సాధారణంగా పెరుగుతారు , అభివృద్ధి చెందుతారు. దాదాపు 4000 మంది నవజాత శిశువులలో ఒకరికి థైరాయిడ్ పనితీరులో తీవ్రమైన లోపం ఉంటుంది, ఎక్కువ సంఖ్యలో తేలికపాటి లేదా మితమైన లోపం ఉంటుంది. ఇలాంటి సమస్యతో పుట్టిన వారికి ఎండో క్రైనాలజిస్టు ద్వారా చికిత్స చేయించు కోవాలి. దీంతో పిల్లలు మానసిక స్థాయి, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుంది.

డెంగీ వ్యాధి నివారణకు చర్యలు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

డెంగీ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జాతీయ డెంగ్యూ మాసోత్సవాలకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఆర్ఒ సి.వెంకట నారాయణమ్మ, మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.